లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
కె. శ్యామ్ రీజనల్ మేనేజర్, సెల్: 63042 20819
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా

ప్రజా చైతన్యమే...

# లక్ష్యం

తెలుగు దినపత్రిక

లక్ష్యం సమస్యమీది...! పరిష్కారం మాది..!
'లక్ష్యం దిన పత్రిక' పాఠకుల అభిరుచి మేరకు ఓ వినుత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టనుంది.
మీ ప్రాంత అభివృద్ధి నేపధ్యంలో వెనుకుబాటుతనానికి కారణాలు ఫోటోతో ఒక చిన్న కామెంట్ పెడితే రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆయా ప్రాంత 'లక్ష్యం' పాత్రికేయ బృందం పరిశీలించి వార్త రూపంలో పత్రికాముఖంగా సమస్యను రాజకీయ, అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా కృషి చేస్తుంది.
ప్రజాచైతన్యమే లక్ష్యం గా ....
మీ ముందుకు వస్తున్నది. ఇంక ఎందుకు ఆలస్యం..!
సంప్రదించవలసిన మొబైల్ నెంబర్స్ :
లక్ష్యం గ్రూప్ ఆఫ్ మీడియా
కె.శ్యామ్, రీజనల్ మేనేజర్ సెల్ : 63042 20819

ఎడిటర్ ఇన్ చీఫ్-మధుసూదనరావు చల్లా
Cell : 6302222748, 9492569010

Simultaneously circulated in Amaravathi, Hyderabad, Vijayawada, Nellore, Ongole, Guntur, Krishna, Chittoor, Kadapa & all Districts of Andhra Pradesh & Telangana.

సంపుటి:1 సంచిక:322 బుధవారం 14-1-2025 పేజీలు : 8 వెల: 3/-

LEGAL AFFAIRS
All legal Affairs About Lakshyam Telugu Daily, Should be filled in Guntur Courts Only

## రాష్ట్రానికి రూ. 567 కోట్ల గ్రాంటు

# విడుదల చేసిన కేంద్రం

- 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు ఆరోగ్య రంగానికి ఆఖరి విడత నిధుల విడుదల
- గత 19 నెలల్లోనే 48 శాతం నిధులను వెచ్చించిన వైద్యారోగ్య శాఖ
- ఎన్డీఏ ప్రభుత్వ కృషికి కేంద్రం గుర్తింపు
- పూర్తి స్థాయిలో 15వ ఆర్థిక సంఘం నిధులు పొందిన మూడవ రాష్ట్రంగా ఏపీ
- హర్షాన్ని వెలిబుచ్చిన వైద్యారోగ్య శాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్
- 2025-26 బడ్జెట్ వ్యయంపై సమీక్షించిన మంత్రి
- పూర్తి స్థాయిలో కేంద్ర సాయం సాధించాలని అధికారులకు ఆదేశాలు

**అమరావతి (లక్ష్యం న్యూస్)**

గత 19 నెలలుగా వైద్యారోగ్య రంగం అభివృద్ధికి ఎన్డీఏ ప్రభుత్వం చేసిన కృషికి కేంద్రం గుర్తింపు మరోసారి లభించింది. రాష్ట్రంలో వైద్యారోగ్య రంగానికి 15వ ఆర్థిక సంఘం సిఫారసు చేసిన మొత్తం రూ.2,600 కోట్ల గ్రాంటును పొందటంలో రాష్ట్రం సఫలీకృతమైంది. ఇందులో భాగంగా ఐదవ మరియు ఆఖరి విడతగా రూ.567.40 కోట్ల గ్రాంటును ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేంద్రం రాష్ట్రానికి సోమవారం నాడు విడుదల చేసినట్లు వైద్యారోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడించారు. దేశంలో ఆరోగ్య రంగానికి రాష్ట్రాల వారీగా కేటాయించబడిన 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్థి స్థాయిలో సాధించిన ఘనత రాష్ట్రానికి దక్కిందని, ఇది సంతోషించదగిన విషయమని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు తమిళనాడు, త్రిపుర రాష్ట్రాలే ఈ ఘనతను దక్కించుకున్నాయని ఆయన వివరించారు.

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలకు అవసరాల మేరకు భవనాల నిర్మాణం, డయాగ్నోస్టిక్ సేవలను మెరుగుపర్చడానికి, బ్లాక్ లెవల్ పబ్లిక్ హెల్త్ లేబరెటరీల ఏర్పాటుకు 15వ ఆర్థిక సంఘం నిధులను వినియోగిస్తారు.

### 2025-26 బడ్జెట్ సమీక్ష

ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి(2025-26) వైద్యారోగ్య శాఖకు కేటాయించబడిన నిధులు, మొదటి 3 త్రైమాసికాల్లో ( ఏప్రిల్ -డిసెంబర్ 2025) జరిగిన ఖర్చులకు సంబంధించి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ సోమవారం సాయంత్రం లోతుగా సమీక్షించారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు వివిధ పథకాల కింద కేంద్ర సాయాన్ని పూర్తిస్థాయిలో సాధించడానికి ఆఖరి త్రైమాసికంలో గట్టి కృషి చేయాలని, కేంద్ర నిధులు పొందడంలో ఏమేరకు విఫలమైనా సంబంధిత అధికారులను బాధ్యుల్ని చేయాల్సి ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. ఈ దిశగా వివిధ పథకాల కింద రావాల్సిన కేంద్ర సాయం, ఇప్పటి వరకు జరిగిన వ్యయం, ఆఖరి త్రైమాసికంలో రావాల్సి ఉన్న కేంద్ర నిధుల గురించిన సమగ్ర సమాచారంతో త్వరలో మరోసారి సమీక్షిస్తానని మంత్రి స్పష్టం చేశారు.

### ఫలించిన వైద్యారోగ్య శాఖ కృషి

సోమవారంనాటి సమీక్ష సందర్భంగా 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు మంత్రిత్వ శాఖకు లభించిన నిధులు, ఇంకా రావాల్సిన నిధుల గురించి, ఇప్పటి వరకు వచ్చిన నిధుల వినియోగం గురించి మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ఆరా తీశారు. వైద్యారోగ్య శాఖకు 2021-22 నుండి 2025-26 వరకు మొత్తం రూ. 2,600 కోట్ల 15వ ఆర్థిక సంఘం నిధులు రావాల్సి ఉండగా సోమవారం నాటికి ఇంకా రూ.567.40 కోట్లు విడుదల కావాల్సి ఉందని అధికారులు తెలిపారు. నిధుల విడుదలలో జాప్యాన్ని గురించి ఆరా తీసి చివరి విడత నిధుల తక్షణ విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో చర్చించాలని సీనియర్ అధికారులను మంత్రి ఆదేశించారు. సోమవారం వరకు రూ. 2,033 కోట్ల మేరకు 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదలయ్యాయని, అందులో రూ.1,896 కోట్ల మేరకు వ్యయం జరిగిందని అధికారులు తెలిపారు. మొత్తం విడుదలైన నిధుల్లో రూ. 1,108 కోట్లు(43 శాతం) 19 నెలల కూటమి ప్రభుత్వ హయాంలోనే వచ్చాయని, గత ప్రభుత్వ హయాంలో 57 శాతం మాత్రమే వచ్చాయని అధికారులు వివరించారు. అదే రీతిన ఇప్పటి వరకు జరిగిన రూ.1,896 కోట్ల ఖర్చులో రూ. 902 కోట్లు (48 శాతం) కూటమి ప్రభుత్వ హయాంలోనే జరిగిందని అధికారులు తెలిపారు.

### తగు ప్రతిపాదనలతో నిధులు

సాధించడంలోనూ, వాటి వినియోగంలోనూ వైద్యారోగ్య శాఖ మంచి పనితీరు కనపరిచినందున మిగిలిన నిధుల విడుదల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో తక్షణమే చర్చించాల్సిన అవసరాన్ని మంత్రి తెలిపారు.లియాధృచ్ఛికంగా మంత్రి నిర్వహించిన బడ్జెట్ సమీక్షా సమావేశం సోమవారం నాడు సాయంత్రం 6 గంటలకు ముగియగా అనంతరం అర గంటలో 15వ ఆర్థిక సంఘం ఆఖరి విడత నిధులను కేంద్రం రాష్ట్రానికి విడుదల చేసినట్లు సమాచారం లభించడంతో మంత్రి ఆనందాన్ని వ్యక్తం చేశారులి.

### నిధుల వినియోగం తీరు

పూర్తి గ్రాంటుగా లభించే 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తి స్థాయిలో సాధించడంలో గత ప్రభుత్వ హయాంలో కొంత వెనుకబాటుతనాన్ని గుర్తించిన మంత్రిత్వ శాఖ గత 19 నెలలుగా ఈ దిశగా దృష్టి సారించింది. ఈ నిధుల సద్వినియోగం కోసం ఎన్డీఏ ప్రభుత్వం భారీ స్థాయిలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, సామాజిక ఆరోగ్య కేంద్రాలు, బిహెచ్‌పియల్ నిర్మాణాలను చేపట్టిందిలి.

1,467 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనాలు, 100 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 7 సామాజిక ఆరోగ్య కేంద్రాలకు భవనాల నిర్మాణాన్ని వైద్యారోగ్య శాఖ చేపట్టింది. గతంలో చేపట్టబడి జాప్యానికి గురైన నిర్మాణ పనులను శీఘ్రతరం చేసింది. పర్యవసానంగా కూటమి ప్రభుత్వ హయాంలో 15వ ఆర్థిక సంఘం నిధుల వినియోగం బాగా పెరగడంతో సంతృప్తి చెందిన కేంద్ర ప్రభుత్వం ఆఖరి విడతగా రూ. 567.40 కోట్లను సోమవారంనాడు విడుదల చేసిందని మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ తెలిపారు. ఈ నిధులను ఆమోదించబడిన అవసరాల మేరకు సద్వినియోగం చేస్తామని మంత్రి అన్నారు.

### నిధుల కేటాయింపులు

సోమవారంనాడు విడుదలైన 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రూ.233.45 కోట్లను ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు, ప్రాథమిక మరియు సామాజిక ఆరోగ్య కేంద్రాల భవనాల నిర్మాణానికి కేటాయించారు. రూ. 218.11 కోట్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల్లో వ్యాధి నిర్ధారణకు అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి నిర్దేశించారు. రూ. 55.89 కోట్లను గ్రామీణ ప్రాంతాల్లో హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్ల ఏర్పాటుకు కేటాయించారు. ఈ సేవలను పట్టణ ప్రాంతాల్లో అందించడానికి రూ. 52.71 కోట్లను ఖర్చు చేస్తారు.

### - 15వ ఆర్థిక సంఘం నిధుల్లో రాష్ట్ర వాటా

రాష్ట్రాల జనాభా మరియు అభివృద్ధి సూచికల ఆధారంగా 15వ ఆర్థిక సంఘం నిధులను వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేటాయిస్తారు. ఈమేరకు మొత్తం నిధుల్లో ఆంధ్రప్రదేశ్ వాటా 3.93 శాతమని అధికారులు మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు తెలిపారు.

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మాజీమంత్రి

### గుండ అప్పలసూర్యనారాయణకు ఘన నివాళి



**మంగళగిరి (లక్ష్యం న్యూస్)**

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ మృతి పట్ల పార్టీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో నేడు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు, ఏపీ బ్రాహ్మణ కార్పొరేషన్ ఛైర్మన్ బుచ్చి రాంప్రసాద్, పార్టీ నాయకులు పర్చూరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అప్పలసూర్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ.. గుండ అప్పలసూర్యనారాయణ పార్టీకి అందించిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఉత్తరాంధ్ర అభివృద్ధిలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లా రాజకీయాల్లో ఆయన కీలక పాత్ర పోషించారని గుర్తు చేసుకున్నారు. ఆయన మృతి పార్టీకి, ఆ ప్రాంత ప్రజలకు తీరని లోటని పేర్కొంటూ వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేశారు.

## సార్లంకపల్లె అగ్నిప్రమాదంపై

# సీఎం చంద్రబాబు సమీక్ష

- బాధిత కుటుంబాలకు అన్ని విధాలా సహాయం అందించాలని ఆదేశం
- ప్రత్యేక క్యాంప్ ద్వారా ఆధార్ కార్డులు, ఇతర కీలక పత్రాలు జారీ చేయాలని సూచన

**నారావారిపల్లి, జనవరి 13 (లక్ష్యం న్యూస్):** కాకినాడ జిల్లా సార్లంకపల్లెలో సంక్రాంతి పండుగ సమయంలో జరిగిన అగ్నిప్రమాదం తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ఘటనపై మంత్రులు, అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. అగ్ని ప్రమాదంలో గ్రామంలోని మొత్తం 38 తాటాకు ఇళ్లు పూర్తిగా కాలిపోయాయని అధికారులు వివరించగా... నష్టపోయిన బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా నిలవాలని సీఎం ఆదేశించారు. ప్రస్తుతం బాధిత కుటుంబాలకు అందిస్తున్న సహాయక చర్యలను హోంమంత్రి అనితతో పాటు సంబంధిత అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తాత్కాలిక వసతి, ఆహారం ఏర్పాటు చేసి వారికి అండగా నిలవాలని ముఖ్యమంత్రి సూచించారు. తక్షణ సహాయంగా ఒక్కో బాధిత కుటుంబానికి రూ.25 వేల చొప్పున పరిహారం అందించాలన్నారు. అగ్నిప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ప్రతి బాధిత కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని ఆదేశించారు. కొత్త ఇల్లు నిర్మించి అప్పగించే వరకు అవసరమైన వసతి సహా ఇతర అన్ని రకాల సహాయాన్ని ప్రభుత్వం అందించాలని సీఎం స్పష్టం చేశారు. అగ్ని ప్రమాదంలో కాలిపోయిన ఆధార్ కార్డులు, ఇతర కీలక డాక్యుమెంట్లను బాధితులకు తిరిగి జారీ చేయడానికి సార్లంకపల్లెలో ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలని ఆదేశించారు. బాధిత కుటుంబాలకు అందుతున్న సహాయ కార్యక్రమాలను జిల్లా ఉన్నతాధికారులు, మంత్రులు నిరంతరం పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు.

## మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి అనుచరుల అక్రమాలపై


# గ్రీవెన్స్ లో ఫిర్యాదు

- తప్పుడు పత్రాలతో భూమి ఆక్రమణ.. న్యాయం చేయాలంటూ విజ్ఞప్తి
- చట్ట బద్ధమైన భూమికి దారి మూసివేసి బెదిరింపులు.. చర్యలు తీసుకోవాలంటూ వినతి
- అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి కృషి చేసిన మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు

**మంగళగిరి (లక్ష్యం న్యూస్)**

అన్నమయ్య జిల్లా ములకలచెరువు మండలం గూడుపల్లి గ్రామానికి చెందిన నిజాముద్దీన్ నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ కార్యక్రమంలో నేతలకు అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తమ గ్రామ పరిధిలో సర్వే నెం. 1 నుంచి సుమారు 200 వరకు 250 ఎకరాల వరకు సోత్రీయం భూములు ఉన్నాయి. ఈ భూములు గ్రామంలోని పేద ప్రజలకు పంపిణీ చేయవలసి ఉండగా గత ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి అనుచరులు తహసీల్దార్ శ్రీనివాసులు ద్వారా అక్రమంగా పట్టాలు మంజూరు చేశారు. అయితే సదరు పట్టాదారులు తమ గ్రామానికి చెందిన వారు కాదని గ్రామంలోని నిజమైన పేదలకు అన్యాయం జరిగింది. కావునా దీనిపై విచారణ జరిపి అక్రమంగా మంజూరు చేసిన పట్టాలను రద్దు చేసి అర్హులకు పట్టాలు మంజూరు చేయాలని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబుకు అర్జీ ఇచ్చి అభ్యర్థించాడు.

పల్నాడు జిల్లా రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన చల్లగిరి అంకమ్మరావు గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమ పూర్వికులు సంపాదించిన 3 ఎకరాల 40 సెంట్ల భూమిని కొందరు వ్యక్తులు డూప్లికేట్ డాక్యుమెంట్లు, డూప్లికేట్ రిజిస్ట్రేషన్ పత్రాలు చూపించి అక్రమంగా సాగు చేస్తున్నారు.పుల్లా సాగర్, పుల్లా జ్యోతి, పుల్లా ఇన్నయ్య, సూరె పద్మావతి, కూరపాటి రమాదేవి అనే ఐదుగురు కలిసి ఈ అక్రమానికి పాల్పడుతున్నారు. ఈ విషయంపై గత 9 సంవత్సరాలుగా ఎంఆర్ఓ, పోలీస్ స్టేషన్, సత్తినెపల్లి ఆర్డీఓ, రాజుపాలెం ఎంఆర్ఓ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఎలాంటి చర్యలు తీసుకోలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు.బాపట్ల



జిల్లా వేటపాలెం మండలం వెంకటరత్నం గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామ పరిధిలో 44 సెంట్ల భూమి కలదు. దానిలో 40 సెంట్లు అక్రమంగా అమ్మేశారు. చట్టబద్ధంగా తమకు రావాల్సిన 4.5 సెంట్ల భూమికి దారి లేకుండా చేశారు. అయితే ఆ 4.5 సెంట్లకు వెళ్లే అడ్డదారిని కూడా అక్రమంగా తమ వైపుకు తిప్పుకుని, తమను తమ కుటుంబ సభ్యులను నిరంతరం ఇబ్బందులకు గురిచేస్తున్నారు. ఆ స్థలం కొనుగోలు చేసిన వారు తమను చంపేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎలాంటి న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరారు.కృష్ణా జిల్లా గుడ్లవల్లేరు మండలం కవుతారం గ్రామానికి చెందిన రోజా గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో ఎం. నంచారమ్మ, హనుమంతరావు, హర్ష, ప్రణవి తమ ఇంట్లోకి చొరబడి కర్రలతో దాడి చేసి, నగ్నంగా ఫోటోలు, వీడియోలు తీసి, ఖాళీ పత్రాలపై బలవంతంగా సంతకాలు తీసుకున్నారు. కోర్టు కేసులు ఉపసంహరించుకోవాలని బెదిరిస్తూ కత్తులతో ప్రాణహానీ హెచ్చరికలు చేసి ఇంటి నుంచి బయటకు గెంటివేసి, పూర్వీకుల ఆస్తిని అక్రమంగా ఆక్రమించుకున్నారు. ఈ వ్యవహారంలో కొంతమంది పోలీస్ సిబ్బంది నిందితులకు సహకరించారు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.పల్నాడు జిల్లా గురజాల మండలం జంగమహేశ్వరపురం గ్రామానికి చెందిన చెన్నారెడ్డి గ్రీవెన్స్ లో అర్జీ ఇచ్చి విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో సర్వే నెం. 1291/3జఐ 0.53 సెంట్లు, 1291/322 0.14 సెంట్లు, 1291/3ఌ 0.18 సెంట్లు మొత్తం 0.85 సెంట్ల భూమిని

## నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో

# పాల్గొన సీఎం..





**నారావారిపల్లె(లక్ష్యం న్యూస్):** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులతో కలిసి స్వగ్రామం నారావారిపల్లెలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, మంత్రి లోకేష్, బ్రాహ్మణి పాల్గొన్నారు. సంబరాల్లో భాగంగా గ్రామంలోని చిన్నారులకు మ్యూజికల్ చైర్స్, బ్యాలెన్స్ వాకింగ్, గన్నీ బ్యాగ్ రేస్, లెమన్ అండ్ స్పూన్, కాక్ ఫైట్, త్రీలెగ్ రేస్, గ్లాస్ అండ్ బెలూన్ రన్ వంటి పలు క్రీడలను నిర్వహించారు. వీటన్నింటినీ సీఎం చంద్రబాబు ఆసక్తిగా తిలకించి సంతోషంగా గడిపారు. క్రీడల్లో చంద్రబాబు, బాలకృష్ణల మనవళ్లు కూడా పాల్గొన్నారు. అనంతరం ఆటల్లో విజేతలైనవారికి బహుమతులు అందజేశారు. చిన్నారులందరితో ఫోటోలు దిగి ఆప్యాయంగా సీఎం చంద్రబాబు ముచ్చటించారు. దాదాపు రెండు గంటల సేపు గ్రామస్తులు, చిన్నారులతో సీఎం చంద్రబాబు గడిపారు. మహిళలు వేసిన ముగ్గులను పరిశీలించి వారికి బహుమానాలు అందించారు. అనంతరంవివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలను అందుకుని పరిష్కారానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలుగు ప్రజల మధ్య

# వైసీపీ బీఆర్ఎస్ కుట్రలు

### - ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

**మంగళగిరి: (లక్ష్యం న్యూస్)**

తెలుగు రాష్ట్రాలు బాగుండాలి, రైతులు బాగుండాలన్నది ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆలోచన విధానం అయితే... తెలుగు రాష్ట్రాలు నాశనం కావాలన్న ఆలోచనలో వైసీపీ - బీఆర్ఎస్‌లు వ్యవహరిస్తున్నాయని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మండిపడ్డారు. మంగళవారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ... రెండు తెలుగు రాష్ట్రాలు నాకు రెండు కళ్లు అన్న స్టేట్స్ మెన్ చంద్రబాబు. మన స్వార్థ రాజకీయాలు మనకు ముఖ్యం తెలుగు రాష్ట్రాలు, తెలుగు ప్రజలకు కాదు అన్న విధంగా వైసీపీ బీఆర్ఎస్ పార్టీలు వ్యవహరిస్తున్నాయి. పోలవరం ఒక మీటర్ తగ్గించుకుంటే ఏం మునిగిపోతుందని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో మాట్లాడుతాడు. కేసీఆర్ వ్యాఖ్యలను అప్పటి సీఎం జగన్ ఖండించాల్సింది పోయి... అసెంబ్లీలో పొగడ్తలతో ముంచేత్తుత్తాడు. కేసీఆర్ కు ఉన్న మెగ్నానమిటీపై జగన్ అసెంబ్లీలో మాట్లాడుతారు. నేడు అదే జగన్ రెడ్డి రాయలసీమ లిఫ్ట్ డ్రామా పేరుతో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు. ఇద్దరు కలిసి పని చేస్తే అది మంచి కోసం జరగాలి కానీ స్వార్థ రాజకీయాల కోసం జగన్, బీఆర్ఎస్ లు పనిచేస్తున్నాయి. ఏపీలో మళ్లీ జగన్ వస్తాడంటూ ఓ ఇంటర్వ్యూలో కేసీఆర్, కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. జగన్ వస్తే ఎన్ని కుట్రలు అయినా ఏపీలో చేయవచ్చునేది బీఆర్ఎస్ కుట్రలో భాగం. జగన్ పుట్టిన రోజునాడు తాడేపల్లి ప్యాలెస్ గేటు బయట కేసీఆర్, కేటీఆర్, జగన్ ఫోటోలతో ఫ్లెక్సీలు పెడతారు. గన్ నాంపల్లికి వెళ్తే బీఆర్ఎస్ నాయకులు స్వాగత బ్యానర్లు కడతారు. కేటీఆర్



ఖమ్మం వస్తే వైసీపీ నాయకులు బ్యానర్లు కట్టి స్వాగతం పలుకుతారు.

**- విద్వేషాలు రెచ్చగొట్టేలా సాక్షి, నమస్తే తెలంగాణలో కథనాలు:**

రాయలసీమ ఎత్తిపోతల పథకం, ఇతర ప్రాజెక్టులపై నమస్తే తెలంగాణ, సాక్షిలు తప్పుడు కథనాలు రాస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల ప్రజలను రెచ్చగొట్టేలా సాక్షి, నమస్తే తెలంగాణ వ్యవహరిస్తున్నాయి. తెలంగాణ నీటికి చంద్రబాబు అడ్డుపడుతున్నాడంటూ నమస్తే తెలంగాణ తప్పుడు కథనం ప్రచురిస్తుంది. సీమకు బాబు ద్రోహం చేస్తున్నాడు, తెలంగాణకు న్యాయం చేస్తున్నాడంటూ సాక్షిలో తప్పుడు కథనం రాస్తారు. సాక్షి, నమస్తే తెలంగాణలో ఒకే రకమైన తప్పుడు కథనాలను ప్రచురిస్తున్నాయి. రెండు పత్రికలు, రెండు పార్టీలు, రెండు కుటుంబాలు కలిసి తెలుగు రాష్ట్రాల ప్రజలను మోసం చేస్తున్నాయి. రాయలసీమ లిఫ్ట్ ను ఆపింది మేమే అంటూ హరీష్ రావు మాట్లాడిన వార్తను నమస్తే తెలంగాణలో రాస్తారు. సీమ లిఫ్ట్ ను నేనే ఆపించానంటూ సీఎం రేవంత్ మాట్లాడినట్లు సాక్షిలో రాస్తారు. వాళ్లని నిలదీయకుండా జగన్ రెడ్డి తప్పుడు కథనాలతో ఎందుకు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుంటున్నాడు. నీ రాష్ట్రంలో నీ డ్రామా నువ్వు ఆడు, నా రాష్ట్రంలో నా డ్రామా నేను ఆడుతా అంటూ జగన్, కేసీఆర్ లు వ్యవహరిస్తున్నారు.

# విశాఖ స్టీల్, భోగాపురం ఎయిర్ పోర్టు విషయంలో చంద్రబాబు పచ్చి అబద్ధాలు




తాడేపల్లి: (లక్ష్యం న్యూస్)

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై ఉన్నతాధికారుల సమావేశంలో సీఎం చంద్రబాబు పచ్చి అబద్దాలు చెబుతున్నారని మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... 18 నెలల పాలనలో తాను చేసిందేమీ లేక ఇంకా వైయస్ఆర్‌సీపీని, వైయస్.జగన్ ని దూషిస్తూ బురద జల్లడం బాబుకి పరిపాటిగా మారిందని ఆక్షేపించారు. కనీసం భూసేకరణ, కోర్టు కేసులు కూడా పరిష్కరించలేని చంద్రబాబు ఎయిర్ నిర్మాణ ఘనత, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై బాబు క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నాడని మండిపడ్డారు. భోగాపురం ఎయిర్ పోర్ట్ పేరుతో 15 వేల ఎకరాలు భూదోపిడీకి ప్లాన్ చేసిన చంద్రబాబు... ప్రజా ఉద్యమంతో తోక ముడిచి 5వేల ఎకరాలకే పరిమితమైన విషయాన్ని గుర్తుచేశారు. అయితే వైయస్.జగన్ హయాంలో ఎయిర్ పోర్టు, ఏరోసిటీ నిర్మాణం కోసం కేవలం 2703 ఎకరాలు మాత్రమే సేకరించి... విమానాశ్రయ నిర్మాణానికి శంకుస్థాపన చేశారని స్పష్టం చేశారు. ఇక పెట్టుబడులు విషయంలోనూ బాబు పచ్చి అబద్దాలు చెప్పడాన్ని ఆయన తీవ్రంగా ఆక్షేపించారు. 2014-19 మధ్య కేవలం రూ.50 వేల కోట్ల పెట్టుబడులతో... 84,333 వేల ఉద్యోగాలు కల్పిస్తే.. వైయస్.జగన్ హాయంలో రూ.69,799 కోట్ల పెట్టుబడులతో 90,230 ఉద్యోగాలు కల్పించిన విషయాన్ని గుర్తు చేశారు. మరోవైపు అప్పులు విషయంలోనూ చంద్రబాబు ప్రభుత్వం సిగ్గు లేకుండా ప్రవర్తిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం ఏడాదిన్నరలో రూ.3.02 లక్షల కోట్లు అప్పు చేసిన కూటమి ప్రభుత్వం.. వైయస్.జగన్ ఐదేళ్లలో చేసిన అప్పులో 90 శాతం 18 నెలల్లోనే చేశారని తేల్చి చెప్పారు. ఇప్పుడు రాష్ట్రం శ్రీలంక కావడం లేదా అని కూటమి నేతలను, ఎల్లో మీడియాను సూటిగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఇంకా ఏమన్నారంటే...

**చంద్రబాబు- క్రెడిట్ చోరీ...**

వివిధ శాఖల ఉన్నతాధికారులతో సమావేశమైనప్పుడు సుదీర్ఘ ఉపన్యాలివ్వడం చంద్రబాబుకు అలవాడు. 18 నెలల్లో కూటమి ప్రభుత్వం చేసిన అంశాలు, ఉన్నతాధికారులకు ఇవ్వాల్సిన సందేశం కన్నా మాజీ ముఖ్యమంత్రి వైయస్.జగన్ ను దూషించడానికి, గత ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమం చేస్తూ పచ్చి అబద్దాలను వల్లె వేశారు. ఈ సమావేశంలో ఉన్నతాధికారులకు ఒక దిశా నిర్దేశం చూపించే కార్యక్రమం ఏమీ కనిపించలేదు. భోగాపురం విమానాశ్రయాన్ని జాతికి అంకితం చేస్తానని చెబుతూ... ఈ ఘనత అంతా నాదే అనేలా క్రెడిట్ చోరీకి ప్రయత్నం చేస్తున్నారు. చంద్రబాబు నాయుడు ఇదే భోగాపురం విమానాశ్రయం పేరుతో భూ దోపిడీ చేయడానికి ఏకంగా 15 వేల ఎకరాలు కావాలన్నాడు. దీంతో ప్రజలు తిరగబడి ఉద్యమాలు చేయడం మొదలుపెట్టేసరికి 5 వేలు ఎకరాలు చాలని మాట మార్చాడు. అదే సమయంలో వైయస్ఆర్‌సీపీ కూడా అంత భూమి అవసరం లేదని చెబుతూ ప్రజల పోరాటంలో గొంతు కలిపింది.

**ఎయిర్ పోర్టుకి అన్ని అనుమతులతో వైయస్.జగన్ శ్రీకారం..**

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత అతి తక్కువ భూమిలోనే ఏరో సిటీ, ఎయిర్ పోర్ట్ రెండింటినీ కలిపి 2703 ఎకరాల్లో అద్భుతమైన అంతర్జాతీయ విమానాశ్రయాన్ని నిర్మించాలని తలపెట్టింది. కరోనా ఉన్నప్పటికీ 2023 మే 3వ తేదీన వైయస్.జగన్ భూమిపూజ చేశారు. అయితే చంద్రబాబు మాత్రం తానే ఎయిర్ పోర్ట్ కట్టానని చెబుతుంటే ఆయన పత్రికలు, టీవీలు అదే నిజమని ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు.వాస్తవానికి ఎయిర్ పోర్టు నిర్మాణానికి అనేక అడ్డంకులను తొలగించాం. విమానాశ్రయ నిర్మాణానికి అడ్డంకిగా కోర్టుల్లో ఉన్న 130 కేసులను పరిష్కరించాం. 3 గ్రామాల్లో 400 కుటుంబాలను తరలించి రూ.960 కోట్ల భూసేకరణ జరిపించాం. విశాఖపట్నం నుంచి భోగాపురం విమానాశ్రయం వెళ్లడానికి 77 మీటర్లు వెడల్పుతో కనెక్టివిటీ రోడ్డు నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశాం. అప్పటి కేంద్ర ఉపరితల రవాణాశాఖ మంత్రి గడ్కరినీ కూడా ఒప్పించాం. ఇదే విషయాన్ని తన మీడియా సమావేశంలో వైయస్.జగన్ స్పష్టం చేశారు. అయినా కూడా భోగాపురం ఎయిర్ పోర్టుని తానే కట్టానని చంద్రబాబు చెబుతున్నాడు. ప్రజలు వాస్తవాలను అర్ధం చేసుకుంటున్నారు.

**స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు బాబు సహకారం..**

విశాఖ స్టీల్ ప్లాంట్ గురించి మాట్లాడుతూ రూ.12వేల కోట్లతో ప్లాంట్ ను కాపాడుకున్నామని చెబుతున్నాడు. ఆ రూ.12 వేల కోట్లు స్టీల్ ప్లాంట్ ను ధారాదత్తం చేయడానికే వాడుతున్నారు తప్ప కాపాడ్డానికి కాదన్న విషయం ప్రజలు గమనించాలి. దాదాపు రెండు దఫాలుగా 1590 మంది రెగ్యులర్ ఉద్యోగులను వీఆర్ఎస్ ద్వారా ఇంటికి పంపించారు. ఈ రూ.12వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ కున్న బాకీలు తీర్చివేసి.. దాన్ని ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడానికి రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ విధంగా విశాఖ స్టీల్ ప్లాంట్ ను నెమ్మదిగా ప్రైవేటీకరణ చేస్తూ దశలవారీగా దీన్ని అమ్మాలని ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం చేస్తుంటే.. దానికి రాష్ట్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోంది. కానీ రూ.12వేల కోట్లతో స్టీల్ ప్లాంట్ ను ఆదుకున్నామని చంద్రబాబు చెప్పడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం.

**పెట్టుబడుల విషయంలోనూ పచ్చి అబద్దాలు..**

ఇక పెట్టుబడుల విషయంలో పచ్చి అబద్దాలు చెబుతున్నారు. దేశంలో వచ్చిన మొత్తం పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని కోతలు కోస్తున్నారు. 2014-19 మధ్య కాలంలో చంద్రబాబు నాయుడు హయాంలో రాష్ట్రంలో భారీ, అతిభారీ పరిశ్రమలుకు సంబంధించిన పెట్టుబడులు రూ.50,708 కోట్లు వచ్చాయి. దాని ద్వారా 84,333 ఉద్యోగాలు వచ్చాయి. 2019-2024 మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ హయాంలో రెండేళ్లు కోవిడ్ వంటి విషమపరిస్థితి ఉన్నప్పటికీ... రూ. 69,799 కోట్ల పెట్టుబడులు వచ్చాయి. 90230 ఉద్యోగాలు కల్పించడం జరిగింది. ఎవరిది గొప్ప ప్రభుత్వం? ఈ రెండు విషయాలు సమాచారహక్కు చట్టం ద్వారా బయటపడ్డాయి. ఇంత గొప్పగా 2019-24 మధ్య వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలన చేస్తే... చంద్రబాబుకు ఆయన అనుకూల మీడియా డబ్బాలు కొట్టడం మాత్రం ఆపడం లేదు. సోషియా ఎకనమిక్ సర్వే ద్వారా 2019-24 వైయస్ఆర్‌సీపీ ప్రభుత్వం హయాంలో ఎంఎస్ఎంఈ రంగంలో 5 ఏళ్లలో 32,79,770 ఉద్యోగాలు తీసుకొస్తే... ఇదే సర్వే ద్వారా చంద్రబాబు హయాంలో చూస్తే 9.05 లక్షల ఉద్యోగాలు మాత్రమే వచ్చాయి. ఇవి సోషియో ఎకనామిక్ సర్వే ద్వారా వెలువడ్డ పచ్చి వాస్తవాలు.

**చంద్రబాబు 18 నెలల పాలనలో బాదుడే బాదుడు**

మా ప్రభుత్వం వచ్చి కరెంటు ఛార్జీలు పెరగవు, అధిక భారం ఉండదని పదే,పదే చెప్పిన చంద్రబాబు తాను అధికారంలోకి వచ్చిన తర్వాత అంతా బాదుడే బాదుడు. 18 నెలల్లో కరెంటు ఛార్జీల రూపంలో రూ.20,135 కోట్లు ప్రజల మీద భారం వేశాడు. హెచ్ ఓ డీ ల విషయంలో చాలా గొప్పలు చెప్పుకునే ప్రయత్నం చేశారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. వైయస్.జగన్ అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అయిపోతుందని, దివాళా తీస్తుందని గగ్గోలు పెట్టారు.5 ఏళ్లలో వైయస్.జగన్ చేసిన అప్పు ఎంత? కేవలం 18 నెలల్లో చంద్రబాబు చేసిన అప్పెంత? అసలు నీకు సిగ్గుందా చంద్రబాబూ? వైయస్.జగన్ హయాంలో ఐదేళ్లు చేసిన అప్పులో 90 శాతం అప్పును చంద్రబాబు కేవలం 18 నెలల్లోనే చేశాడు. అయినా కూడా ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయడం లేదు, ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వహించకుండానే ఏకంగా రూ.3,02,303.7 కోట్ల అప్పును కేవలం 18 నెలల్లోనే చేశాడు. ఇంకా మూడేళ్లలో ఎంత అప్పు చేస్తారో తెలియదు. సంవత్సరం ఆరు మాసాల్లోనే ఇంత ఘోరమైన అప్పు చేసిన.. మీరు వైయస్.జగన్ ను విమర్శించడం దుర్మార్గమని అంబటి రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్.జగన్ అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక అవుతుందన్న వాళ్లంతా.. ఏడాదిన్నరలోనే అంతకంటే ఎక్కువ చంద్రబాబు అప్పు చేస్తే ఏపీ అమెరికా అవుతుందా? అని నిలదీశారు. దీనికి ఎందుకు సమాధానం చెప్పరని మండిపడ్డారు.

**పాత్రికేయల ప్రశ్నలకు బదులిస్తూ...**

రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు టైగర్ ఆఫ్ మార్షల్ ఆర్ట్స్ అవార్డు ఎవరిచ్చారో తెలియదు కానీ.. అవార్డు రావడం సంతోషం. కానీ ఆయన దగ్గర ఇంకా చాలా ఆర్ట్స్ ఉన్నాయి. రాజకీయాలు, సినిమాల్లో కూడా నటించగల సామర్థ్యం కలిగిన వ్యక్తి పవన్ కళ్యాణ్. సినిమాల కంటే రాజకీయాల్లోనే ఇంకా బాగా నటిస్తున్నాడు. చంద్రబాబును అనవసరంగా పొగడ్డం, వైయస్.జగన్ ను అనవసరంగా తిట్టడం అనే ఆర్ట్ చాలా గొప్పది. వైయస్.జగన్ బెంగుళూరులో కూర్చుని కుట్రలు చేస్తున్నాడన్న టీడీపీ నేతల ఆరోపణలపై..వైయస్.జగన్ బెంగుళూరులో కూర్చోని కుట్రలు చేయాల్సిన అవసరం లేదని కొట్టిపారేశారు. ప్రతిపక్షపార్టీగా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేకవిధానాలపై విమర్శలు చేస్తామే తప్ప.. కుట్రలు చేయాల్సిన అవసరం లేదు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు పూర్తిగా హైదరాబాద్ లోనే ఉన్నారు. కానీ వైయస్.జగన్ ప్రతి వారం వచ్చి ప్రజలతో మమేకమవుతున్నారు. అనేక చోట్ల పరామర్శలకు వెళ్తున్నారు. అయినా కడుపుమంటతో టీడీపీ నేతలు... విమర్శలు చేయడం అలవాటుగా మారింది. కానీ ఇవాల్టికి చంద్రబాబు, లోకేష్, పవన్ కళ్యాణ్ అద్దె ఇళ్లలో ఉంటున్నారు. అది కూడా నదీగర్భంలో ఉన్న ఇంటిలో ఉన్నారు. నేను బహిరంగంగా ప్రజల సమక్షంలో డ్యాన్స్ వేశాను.. కానీ పవన్ కళ్యాణ్ ఎక్కడబడితే అక్కడే డాన్స్ వేస్తున్నారు. మీ నెత్తికెక్కి డాన్స్ వేయాల్సిన అవసరం మాకు లేదు. ఆయన గ్రామాల్లోకి వెళ్లి తెలుసుకుంటే మీ జనసేన కార్యకర్తల నెత్తిమీద టీడీపీ కార్యకర్తలు డాన్స్ వేస్తున్నారు అది చూసుకొండి పవన్ కళ్యాణ్ గారూ? టీటీడీలో జరుగుతున్న కుట్ర అంతా చంద్రబాబు, ఆరోపణలు చేస్తున్న బిజేపీ వారే చేస్తున్నారు. చంద్రబాబు ఇప్పటికీ దైవాన్ని అడ్డంపెట్టుకుని తుచ్ఛమైన రాజకీయాలు చేస్తున్నారు. కేవలం వైయస్.జగన్ మీద వ్యతిరేకత కలిగించడానికి అత్యంత నీచంగా మతాన్ని సైతం ఉపయోగించుకుంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ద్వారకానాథ్ రెడ్డి అనుచరుల అక్రమాలపై

# గ్రీవెన్స్ లో ఫిర్యాదు

(మొదటిపేజీ తరువాయి )

గురజాల శివారులో చట్టబద్ధంగా కొనుగోలు చేశాను. అయితే, సాంబిరెడ్డి, అతని అన్నదమ్ములు కలిసి పొలంలో ఉన్న ముళ్లకంచెలు తొలగించి గట్లు చెడగొట్టి, భూమిని తన ఆధీనంలోకి తీసుకునే ప్రయత్నం చేస్తున్నారు. అంతేకాకుండా తనను భూమిలోకి వెళ్లనీయకుండా బెదిరింపులకు పాల్పడుతూ, దాడులకు ప్రయత్నిస్తున్నారు. దీనిపై పలుమార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదు. కావునా వారిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరాడు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు.



అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు



కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు

# తెలుగు ప్రజల మధ్య వైసీపీ బీఆర్ఎస్ కుట్రలు

(మొదటిపేజీ తరువాయి )

గత వారం రోజులుగా నమస్తే తెలంగాణ, సాక్షి రెండు తెలుగు రాష్ట్రాల్లో కుట్రలకు తెరతీశాయి.

**- చర్చలతో సమస్యలు పరిష్కారం... అదే మా విధానం:**

16 తెలంగాణ ప్రాజెక్టులపై చంద్రబాబు ఫిర్యాదు చేసి అడ్డుకుంటున్నాడంటూ నమస్తే తెలంగాణలో కథనం రాస్తారు. తెలంగాణలో మరో 16 ప్రాజెక్టుల నిర్మాణానికి చంద్రబాబు అడ్డుకోవడం లేదంటూ సాక్షిలో తప్పుడు కథనం రాస్తారు. చంద్రబాబు అడ్డుకుంటున్నారని నమస్తే తెలంగాణ రాస్తుంది, కాదు కాదు అడ్డుకోవడం లేదని సాక్షి రాస్తుంది? ఆంధ్ర నీటి దోపిడీ కొనసాగుతుందంటూ నమస్తే తెలంగాణలో కథనాలు రాస్తారు. జగన్ ఏమో నీళ్లన్ని తెలంగాణకే చంద్రబాబు అప్పగిస్తున్నారంటూ వ్యాఖ్యలు చేస్తారు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చు రేపి రాజకీయ పబ్బం కోసమే వైసీపీ, బీఆర్ఎస్ లు వ్యవహరిస్తున్నాయి. రెండు తెలుగు రాష్ట్రాలు వివాదాలు లేకుండా కలిసి కూర్చొని మాట్లాడుకోవాలన్నది కూటమి ప్రభుత్వ విధానం. రాయలసీమకు నీరు ఇచ్చేందుకు తెలంగాణ రైతాంగాన్ని కలుపుకొని ముందుకు వెళ్లాలన్నది మా విధానం. రాయలసీమ ఎత్తిపోతల పథకంపై ఎన్జీటీ అడ్డుకున్నప్పుడు జగన్ ఎందుకు క్లియర్ చేయించలేదు? 2020లోనే వైసీపీ



ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కౌంటర్ దాఖలు చేయలేదు, సమాధానం చెప్పలేదు? ప్రాజెక్టు నిర్మాణాన్నే కొనసాగించడం లేదు, కేవలం డీపీఆర్ కోసమే అంటూ చెప్పారు. మరోసారి సాగునీటి కోసం కాదు తాగునీటి కోసం అంటూ జీఓ ఇస్తారు. దాదాపు రాయలసీమ లిఫ్ట్ పేరుతో రూ.1000 కోట్లు పెద్దిరెడ్డి దోచుకున్నారు. అందుకే మిథున్ రెడ్డి ఆస్తులు పెరిగాయి. కేవలం చేపల పులుసు, విందులు వినోదాలకు తప్పితే రాష్ట్ర ప్రయోజనాలకు జగన్ ప్రాధాన్యత ఇవ్వరు. హైదరాబాద్ లో ఉన్న ఆస్తులు, ప్యాలెస్‌ల కోసం బీఆర్ఎస్



దోస్తుల కోసం జగన్ పనిచేస్తున్నాడు. జగన్, బీఆర్ఎస్ కుట్రలను గ్రహించే ప్రజలు బుద్ధి చెప్పారు. ఇంకా వాళ్ల బుద్ధి మారలేదు. విద్వేషాలు రెచ్చగొట్టడం కాకుండా.. రెండు రాష్ట్రాల ప్రజల అభివృద్ధి కోసం పాటుపడండి. రెండు రాష్ట్రాలు బాగుండాలి, రెండు రాష్ట్రాల ప్రజలు అభివృద్ధిలో ముందుండాలని చెప్పిన నిజమైన స్టేట్స్ మెన్ చంద్రబాబు. రెచ్చగొట్టే వ్యాఖ్యలకు ప్రజలు ప్రభావితం కాకుండా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

# వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్రాంతి శుభాకాంక్షలు

తాడేపల్లి (లక్ష్యం న్యూస్)

మకర సంక్రాంతి పర్వదినం సందర్భంగా రాష్ట్ర ప్రజలకు, రెండు తెలుగు రాష్ట్రాలలోని ప్రజలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న తెలుగు వారందరికీ మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, సొంత గ్రామాలపై మనకున్న మమకారాన్ని ప్రతిబింబించే మహత్తర పర్వదినమని ఆయన అన్నారు. భోగి మంటలు, రంగవల్లులు, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల ఆటలు, గాలిపటాల సందడి, పైరు పచ్చల కళకళలు గ్రామాల్లో సంక్రాంతి శోభను మరింతగా పెంచుతున్నాయని పేర్కొన్నారు. ఈ భోగి, సంక్రాంతి, కనుమ పండుగలను రాష్ట్రంలోని ప్రతి కుటుంబం ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ పండుగలు అందరి జీవితాల్లో శాంతి, సుఖసంతోషాలు, ఐశ్వర్యం తీసుకురావాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు



# ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వద్దు

విశాఖపట్నం (లక్ష్యం న్యూస్)

విశాఖపట్నంలోని వైయస్ఆర్‌సీపీ జిల్లా కార్యాలయంలో పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా భోగి మంటలు వేసిన పార్టీ నాయకులు. పీపీపీ విధానంలోకి మెడికల్ కాలేజీలకు సంబంధించిన జీఓ ప్రతులు ఆ మంటల్లో దహనం చేసి, నిరసన వ్యక్తం చేశారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణపై ప్రభుత్వం వెంటనే నిర్ణయం మార్చుకోవాలని వారు డిమాండ్ చేశారు.

**ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా నాయకులు ఎవరెవరు ఏమన్నారంటే..:**

సీఎం చంద్రబాబు మనసు మారాలి

:కెకె రాజు. వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు

మాయమాటలు, అబద్ధపు మాటలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి, గత 19 నెలలుగా మోసం, వంచనతో పాలన సాగిస్తోంది. ఎన్నికల్లో ఇచ్చిన ఏ హామీ నెరవేర్చకుండా సీఎం చంద్రబాబు మరోసారి ప్రజలకు వెన్నుపోటు పొడిచారు. అందుకే కూటమి పెద్దల మనసుల్లో నిండి ఉన్న మోసం, వంచన, నిరంకుశత్వం వంటి దుర్గుణాలన్నీ ఈ భోగి మంటల్లో కాలిపోవాలని, కనీసం ఇప్పుడైనా ప్రజలకు మేలు చేసేలా సీఎం చంద్రబాబుకు సద్బుద్ధి ఇవ్వాలని దేవుడిని ప్రార్థించాం. ముఖ్యంగా ప్రజారోగ్య రంగాన్ని నిర్వీర్యం చేసేలా 10 కొత్త మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించాన్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా ఆయన మనసు మార్చాలని దేవుడిని ప్రార్థించాం. అలాగే, ఆ నిర్ణయంపై మా నిరసన వ్యక్తం చేస్తూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు సంబంధించిన జీఓ ప్రతులు భోగి మంటల్లో దహనం చేశాం.కూటమి ప్రభుత్వంలో అందరికీ ద్రోహం:పేరాడ రమణకుమారి. వైయస్ఆర్‌సీపీ విశాఖ జిల్లా మహిళా అధ్యక్షురాలు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన నాటి నుంచి యువత, ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, మహిళలు.. ఇలా అన్ని వర్గాలకు తీవ్రమైన ద్రోహం చేశారు. ఇకనైనా వారి మేలు గురించి ప్రభుత్వం ఆలోచించాలి.వైయస్ఆర్‌సీపీప్రభుత్వ హయాంలో ఐదేళ్లూ రాష్ట్ర ప్రజలంతా సంక్రాంతి పండుగను ఎంతో ఆనందోత్సాహాల మధ్య జరుపుకొంటే, కూటమి ప్రభుత్వం వచ్చాక జరుగుతున్న ఈ రెండో సంక్రాంతికి కూడా ఏ ఇంటా ఆ శోభ కనిపించడం లేదు. ముఖ్యంగా కూటమి పాలనలో మహిళలు అన్ని విధాలుగా నష్టపోయారు. ఇకనైనా గత ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన



హామీలు నెరవేర్చాలి. కాగా, ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, మాజీ ఎమ్మెల్యేలు తిప్పల నాగిరెడ్డి, తైనాల విజయకుమార్, చింతలపూడి వెంకటరామయ్య, విశాఖ పశ్చిమ నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త మళ్ల విజయప్రసాద్, దక్షిణ నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్‌కుమార్, తూర్పు నియోజకవర్గం పార్టీ సమన్వయకర్త మొల్లి అప్పారావు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్‌తో పాటు, పలువురు కార్పొరేటర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పూల ప్రసాద్ మృతికి వైయస్ఆర్‌సీపీ నేతల సంతాపం



అనంతపురం:(లక్ష్యం న్యూస్)

శింగణమల మండలం వైయస్ఆర్‌సీపీ కన్వీనర్ పూల ప్రసాద్ మృతి పట్ల అనంతపురం జిల్లా వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. గత కొద్ది రోజులుగా అనంతపురంలోని కిమ్స్ సవేరా ఆసుపత్రిలో గుండె సంబంధిత వ్యాధితో చికిత్స పొందుతూ, మంగళవారం ఉదయం పూల ప్రసాద్ తుదిశ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న అనంత వెంకటరామిరెడ్డి, పార్టీ సమన్వయకర్తలు సాకే శైలజానాథ్, తలారి రంగయ్య, ఎన్నారై విభాగం కన్వీనర్ ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణరెడ్డితో పాటు ఇతర పార్టీ నాయకులతో కలిసి పూల ప్రసాద్ భౌతికకాయానికి నివాళులర్పించారుఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ, "ఒక నిబద్ధత గల నాయకుడిని కోల్పోయాం. పూల ప్రసాద్ మృతి పార్టీకి తీరని లోటు" అని అన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. పూల ప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని కోరారు.

## ఖమ్మంలో వైయస్ జగన్ అభిమానులను
# పరామర్శించిన కారుమూరు వెంకట్ రెడ్డి




ఖమ్మం:(లక్ష్యం న్యూస్)

తెలంగాణ రాష్ట్రం ఖమ్మం పట్టణంలో వైయస్ఆర్‌సీపీ అధినేత, ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్ రెడ్డి అభిమానులను వైయస్ఆర్‌సీపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్ రెడ్డి పరామర్శించారు. వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించినందుకు వైయస్ జగన్ అభిమానులపై పోలీసులు కేసులు నమోదు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. గత డిసెంబర్ 21న ఖమ్మంలో వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ర్యాలీ, రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినందుకు గాను 11 మంది వైయస్ఆర్ అభిమానులపై పోలీసులు అక్రమంగా కేసులు నమోదు చేశారని వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ వేడుకలకు నిధులు ఎక్కడి నుంచి వచ్చాయన్న పేరుతో, ఇతర పార్టీల నుంచి సహాయం అందిందా అంటూ కార్యకర్తలను పోలీసులు విచారించారని, అందులో 8 మందిని రిమాండ్‌కు తరలించి 13 రోజుల పాటు జైలులో ఉంచారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణలోని ఒక మంత్రి, అతని కుమారుడు పరోక్షంగా తెలుగుదేశం పార్టీకి మద్దతుగా వ్యవహరిస్తూ వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలను వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఒక ర్యాలీ టీడీపీ కార్యాలయం ముందు నుంచి వెళ్లడమే నేరమా అని ప్రశ్నించారు. ఆంధ్రప్రదేశ్‌లో కూడా వైయస్ జగన్ అభిమానులపై ఇలాగే తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని, కోడిని లేదా మేకను కోసినా కేసులు పెడుతున్న పరిస్థితి నెలకొందని విమర్శించారు. అయినప్పటికీ, ఎన్ని కేసులు పెట్టినా వైయస్ఆర్‌సీపీ శ్రేణులు భయపడబోవని స్పష్టం చేశారు. వచ్చే ఏడాది ఖమ్మంలో ఇంకా ఘనంగా వైయస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహిస్తామని, ప్రజాస్వామ్య హక్కులను అణచివేయలేరని వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. త్వరలోనే ఈ కేసుల బాధితులు వైయస్ జగన్‌మోహన్ రెడ్డిని వ్యక్తిగతంగా కలవబోతున్నారని ఆయన తెలిపారు.

## బీచిగానిపల్లిలో 'కాఫీ విత్ వైయస్ఆర్‌సీపీ క్యాడర్' కార్యక్రమం

శ్రీ సత్యసాయి జిల్లా: 999 పెనుకొండ నియోజకవర్గం, పరిగి మండలం బీచిగానిపల్లి పంచాయతీ పరిధిలోని వంగలపల్లి, పాత్రగానిపల్లి గ్రామాల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 'కాఫీ విత్ వైయస్ఆర్‌సీపీ క్యాడర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, వైయస్ఆర్‌సీపీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చ్ఛార్జ్ కె.వి. ఉషశ్రీచరణ్ పాల్గొని గ్రామ ప్రజలను ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా ఉషశ్రీచరణ్ గారు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రతి గడపకు వెళ్లి ప్రజలను కలుసుకుని, వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారి ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో పార్టీలకు అతీతంగా ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించిందని ప్రజలకు వివరించారు. ప్రజల శ్రేయస్సే లక్ష్యంగా పాలన సాగించిన జననాయకుడు వైయస్ జగన్‌మోహన్ రెడ్డి గారేనని గుర్తు చేశారు. రైతులకు ప్రతి ఏడాది రైతు భరోసా, పంట నష్టపోయినా పంట బీమా అందించి రైతులకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు జగనన్న గారని తెలిపారు. ఇందుకు భిన్నంగా, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రెండేళ్లు గడిచినా ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను తీవ్రంగా అన్యాయం చేసిందని ఆరోపించారు. ఈ విషయాలను ప్రజలకు స్పష్టంగా వివరించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా బీచిగానిపల్లి పంచాయతీలో పంచాయతీ కమిటీ సమావేశం నిర్వహించగా, వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలతో కలిసి స్థానిక సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల ప్రజాప్రతినిధులు, మండల నాయకులు, వైయస్ఆర్‌సీపీ కార్యకర్తలు, బీచిగానిపల్లి పంచాయతీతో పాటు వంగలపల్లి, పాత్రగానిపల్లి గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కాకినాడ జిల్లా సార్లంకపల్లె అగ్ని ప్రమాదంపై వైయస్ జగన్ దిగ్భ్రాంతి



కాకినాడ జిల్లా (లక్ష్యం న్యూస్) రౌతులపూడి మండలం సార్లంకపల్లె గ్రామంలో చోటుచేసుకున్న ఘోర అగ్ని ప్రమాదం పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మన్యంలో మారుమూల ప్రాంతంలో ఉన్న ఈ తండాలో 38 పూరిళ్లు పూర్తిగా దగ్ధమై, సుమారు 120 మంది గ్రామస్థులు కట్టుబట్టలతో మిగిలిపోవడం అత్యంత దారుణమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మంటలు దావానలంలా వ్యాపించి క్షణాల్లోనే ఊరంతా భస్మీపటలం కావడం తీవ్రంగా కలచివేసిందని వైయస్ జగన్ తెలిపారు. ఈ ఘటనలో బాధితులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా తక్షణమే వసతి, ఆహారం, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వం అండగా నిలవాలని డిమాండ్ చేశారు. అదే విధంగా, ప్రతి బాధిత కుటుంబానికి తక్షణ సాయంగా రూ.1 లక్ష ఆర్థిక సహాయం అందించాలన్నారు. అగ్ని ప్రమాదంలో ఇల్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికి కొత్త ఇల్లు మంజూరు చేయాలని, ఆ ఇళ్లు నిర్మించి అప్పగించే వరకు తాత్కాలిక నివాసం, ఇతర అవసరమైన సహాయాన్ని పూర్తిస్థాయిలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని వైయస్ జగన్ కోరారు. ప్రభుత్వం మానవీయ దృక్పథంతో స్పందించి బాధితులను ఆదుకోవాలని, వారి జీవితాలు మళ్లీ సాధారణ స్థితికి రావడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశానికే ఏపీ రోల్ మోడల్









**–ఆస్పత్రి బిల్లుల ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికే సీఎంఆర్ఎఫ్**
**– అభివృద్ధి, సంక్షేమం కూటమికి రెండు కళ్లు**
**– సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో మంత్రి గొట్టిపాటి**

అద్దంకి (లక్ష్యం న్యూస్)

వివిధ అనారోగ్య సమస్యలు, ఇతర కారణాలతో ఆస్పత్రుల పాలవుతున్న బాధితుల ఆర్థిక ఇబ్బందులు తొలగించడానికే ముఖ్యమంత్రి సహాయ నిధి అని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని జే.పంగలూరు మండలం, ముప్పవరం గ్రామంలో మంత్రి గొట్టిపాటి మంగళవారం నాడు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. సుమారు 91 మంది లబ్ధిదారులకు రూ.59,52,372., విలువైన చెక్కులను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ఆరోగ్య కారణాలతో వేలు, లక్షలాది రూపాయిలను ఆస్పత్రి బిల్లులుగా చెల్లించే క్రమంలో ఎన్నో కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటాయని తెలిపారు. వాటిని తొలగించడానికే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సీఎం చంద్రబాబు అర్హులకు ఆర్థిక సహాయం చేస్తున్నారని వివరించారు. పేదలకు సంక్షేమాన్ని అందించడంలో సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం దేశానికే రోల్ మోడల్ గా నిలుస్తుందని మంత్రి గొట్టిపాటి పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తం చేసినా., ఒక వైపు ప్రజలకు సంక్షేమాన్ని అందిస్తూనే మరోవైపు అమరావతి రాజధాని నిర్మాణంతో అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్నామని తెలిపారు. అమరావతిలో ప్రపంచ స్థాయి నిర్మాణాలు జరుగుతుంటే జగన్మోహన్ రెడ్డితో పాటు కొందరు వైసీపీ నేతలు ఈర్ష్యతో అసత్య ఆరోపణలు చేస్తున్నారని మండి పడ్డారు. రాజధాని అమరావతితో పాటు రాష్ట్ర అభివృద్ధిపై వైసీపీ నేతల దిగజారుడు విమర్శలను ప్రజలందరూ తిప్పి కొట్టాలని మంత్రి గొట్టిపాటి పిలుపునిచ్చారు. సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ తరువాత ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. వారి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు మంత్రి గొట్టిపాటి ఆదేశాలు జారీ చేశారు.

**సహకార రంగానికి కారుసాల సేవలు వెలకట్టలేనివి...**

సహకార సేవా రంగానికి కారుసాల శింగయ్య చౌదరి చేసిన సేవలు వెలకట్టలేనివని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని కొరిశపాడు మండలం రావినూతలలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కారుసాల శింగయ్య చౌదరి విగ్రహాన్ని మంత్రి గొట్టిపాటి మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., 1983వ సంవత్సరంలో మొదటిసారి ముఖ్యమంత్రి అయిన ఎన్టీ రామారావును రావినూతల తీసుకొచ్చి నూతనంగా నిర్మించిన సొసైటీ భవనంతో పాటు కిలో రెండు రూపాయిల బియ్యం పథకాన్ని కూడా ప్రారంభింపజేసిన ఘనత శింగయ్య చౌదరికే దక్కుతుందన్నారు. అదే విధంగా రావినూతల సహకార సంఘాన్ని రాష్ట్రంలోని అన్ని సొసైటీలకు ఆదర్శంగా నిలిపారని కొనియాడారు.

**ప్రభుత్వాలకు సహకరించాలి....**

అన్ని ప్రభుత్వాలే చేయలేవని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. రావినూతల గ్రామంలో దశాబ్ధాల క్రితమే నిర్మించిన ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించిన ఎందరో ఉన్నత స్థానాలకు వెళ్లారని గుర్తు చేశారు. అద్దంకి నియోజకవర్గంలోని మొత్తం 103 గ్రామాల్లో 45 పాఠశాలలు ఉన్నాయని మంత్రి తెలిపారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలకు చెందిన 6,500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించామన్నారు. అద్దంకిలో జరిగిన మంచి కార్యక్రమం స్ఫూర్తితో మంత్రులు నారాయణ, అనిత, సత్య కుమార్ లు కూడా తమ నియోజకవర్గాల్లోని విద్యార్థులకు సైకిళ్లను ఉచితంగా అందించారని వెల్లడించారు. మంచి కార్యక్రమాలకు దాతలు కూడా ముందుకు రావడం అభినందనీయమని మంత్రి గొట్టిపాటి చెప్పారు. కార్యక్రమంలో ప్రముఖ సినీ నటుడు రఘుబాబుతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## ఓఎన్జీసీ మోరి బావి బ్లోఅవుట్‌పై
## లోతైన విచారణ చేయాలి



తిరుపతి (లక్ష్యం న్యూస్)

భారీ డ్రిల్లింగ్‌లో ఏ మాత్రం అనుభవం లేని డీప్ ఇండస్ట్రీస్‌కు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండంల, ఇరుసుమండలంలో ఓఎన్జీసీ కాంట్రాక్ట్ ఇచ్చారు. దీని వల్ల మోరి బావి5 వద్ద భారీ బ్లోఅవుట్ జరిగి, 150 అడుగలకు పైగా మంటలు చెలరేగి వేలాది ఎకరాల్లో పంటలు తగలబడి, వందల కోట్ల నష్టం జరిగింది. ఈ దుర్ఘటన వెనుక ప్రభుత్వ బాధ్యతా రాహిత్యం స్పష్టంగా కనిపిస్తుంటే, దీన్ని సహజంగా జరిగిన ప్రమాదంగా చిత్రీకరించి ప్రభుత్వ పెద్దలు మసిపూసి మారేడుగాయ చేసే ప్రయత్నం చేస్తున్నారు. డీప్ ఇండస్ట్రీస్ అనే ఓ అమెరికన్ కంపెనీకి అనుభవం లేకపోవడమే ఈ ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. అందుకే బ్లోఅవుట్ జరగ్గానే తక్షణ ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోకుండా కంపెనీ ప్రతినిధులు అక్కడి నుంచి పారిపోయారు. మరోవైపు సీరియస్‌గా సహాయ పనులు చేయాల్సిన అధికారులు నవ్వుతూ కనిపించారు. అందువల్లే బ్లోఅవుట్‌పై అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి.

**లోతైన విచారణ జరపాలి:**

అందుకే డీప్ ఇండస్ట్రీస్ సంస్థకు కాంట్రాక్టు ఎలా దక్కిందనే దానిపై లోతైన విచారణ జరపాలి. అప్పుడే ప్రభుత్వ పెద్దలు, కంపెనీ ప్రతినిధుల మధ్య ఎన్ని వేల కోట్లు చేతులు మారాయో తెలుస్తుంది. అసలు ఎవరి ద్వారా ఈ కంపెనీ సహజ వాయువును వెలికి తీసే కాంట్రాక్టు దక్కించుకుందో ప్రజలందరికీ తెలియాల్సిన అవసరం ఉంది. కాగా, ప్రమాద ఘటనను కూడా కొందరు ప్రభుత్వ పెద్దలు ఆదాయ వనరుగా మార్చుకున్నారని, అది మరీ దారుణమని భూమన కరుణాకర్‌రెడ్డి ఆక్షేపించారు.

## కొణిజేటి శివలక్ష్మి మృతిపై వైయస్ జగన్ సంతాపం



తాడేపల్లి: (లక్ష్యం న్యూస్) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత కొణిజేటి రోశయ్య సతీమణి శివలక్ష్మి (86) మృతి పట్ల మాజీ ముఖ్యమంత్రి, వైయస్ఆర్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డి తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రోశయ్య కుమారుడు కొణిజేటి శివ సుబ్బారావుతో శ్రీ వైయస్ జగన్ ఫోన్‌లో మాట్లాడి పరామర్శించారు. శివలక్ష్మి గారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. శివలక్ష్మి గారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, ఈ దుఃఖ సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

## ధరలు పెంచి ప్రజలను ఆర్థికంగా దోపిడీ




వైయస్ఆర్ జిల్లా: (లక్ష్యం న్యూస్)

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నిత్యావసర వస్తువులు, మద్యం ధరలు విపరీతంగా పెంచి ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని వైయస్ఆర్‌సీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. ధరల పెంపు కారణంగా ఈసారి సంక్రాంతి పండుగను పేదలు, మధ్యతరగతి ప్రజలు చేసుకునే పరిస్థితి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నిత్యావసర వస్తువులతో పాటు మద్యం ధరలను కూడా విపరీతంగా పెంచిందని ఆరోపించారు. చింతపండు, కొబ్బరి, వంటనూనె, బియ్యం వంటి నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయని తెలిపారు. అదే సమయంలో రాష్ట్రంలో నకిలీ, కల్తీ మద్యం తయారీ విపరీతంగా పెరిగిపోయిందని, గోవా మద్యం విచ్చలవిడిగా అమ్ముతున్నారని విమర్శించారు. సంక్రాంతి పండుగ కానుకగా ప్రభుత్వం మద్యం ధరలను మరింత పెంచిందని మండిపడ్డారు. 180 ఎంఎల్ మద్యం ధరను రూ.10 పెంచడం ప్రజలపై అదనపు భారమని పేర్కొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పాలనలో ఉన్న ధరలతో పోలిస్తే, కూటమి ప్రభుత్వం భారీగా ధరలు పెంచిందని విమర్శించారు. అదే విధంగా, ప్రతి మద్యం షాప్ నుంచి ఎన్నికోట్లు లంచాలు వసూలు చేశారని, ఈ వ్యవహారంలో ఎక్సైజ్ మంత్రి, "చిన బాబు" పాత్ర ఏమిటని ప్రశ్నించారు. గతంలో సంక్రాంతికి పనికిరాని వస్తువులను వేసి భోగి మంటలు వేసుకునేవారని, ఇప్పుడు ఈ ప్రభుత్వాన్నే భోగి మంటల్లో వేయాల్సిన పరిస్థితి వచ్చిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కూటమి ప్రభుత్వం 18 నెలల కాలంలోనే రూ.300 కోట్ల అప్పులు చేసిందని, రాష్ట్రంలో అవినీతి విచ్చలవిడిగా పెరిగిపోయిందని ఆరోపించారు. ఎన్నికల ముందు రామరాజ్యం తెస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం, ఇప్పుడు రాక్షస పాలన సాగిస్తోందని రాచమల్లు శివప్రసాద్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు.

ప్రజా చైతన్యమే...
లక్ష్యం
తెలుగు దినపత్రిక

బుధవారం 14-1-2025

## తిరువూరు వైసిపి నాయకుల విలేకరుల సమావేశం.



**ఏ కొండూరు, జనవరి: 13( లక్ష్యం ప్రతినిధి )**

దేవినేని అవినాష్, నల్లగట్ల స్వామి దాస్ లపై టిడిపి నాయకుడు ఆలవాల రమేష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల్ని తీవ్రస్థాయిలో ఖండించిన వైసిపి నేతలు..ఏ.కొండూరు మండలంలో 320 మరుగుదొడ్ల నిధులు స్వాహ చేసిన నువ్వా మా నేతల గురించి మాట్లాడేది..నువ్వు రాసలీలల నాయకుడివి నీకు రాజకీయం ఎందుకనీ మండిపడ్డ వైసిపి నేతలు..ఇవాళదొ ఓ పదవుందని మాట్లాడే నువ్వు గత ఐదేళ్లలో అసలు కంటికి కనిపించావా.?దేవినేని నెహ్రూ కుటుంబం యొక్క చరిత్ర తెలిసే మాట్లాడుతున్నావా..ప్రజల సమస్యల్ని లేవనెత్తితే సమాధానం చెప్పలేక నువ్వు చాలెంజ్ లు చేస్తావా.?సంక్షేమం,అభివృద్ధిలో విఫలమైన మీరు సవాలు విసరడం హాస్యాస్పదం.. వైసిపి పథకాల్నే పేరు మార్చి అమలు చేస్తున్న మీరు మమ్మల్నా విమర్శించేది..దమ్ముంటే రా..మీపార్టీ ప్రజలకు హామీలిచ్చి మోసం చేసిన వాటిపై చర్చిద్దామా రమేష్ రెడ్డి..వైసిపి పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమంతో పాటు,ప్రజల వద్దకే సచివాలయాలు,ఆర్బికె, హెల్త్ క్లినిక్ తీసుకొచ్చాం..నీఇంటి ముందర రోడ్డు వేసుకోలేని నువ్వు మా పార్టీ నేతల్ని ఏకవచనంతో మాట్లాడే స్థాయా..తిరువూరు గడ్డపై వైసీపీ జెండాను ఎగరేస్తాం దమ్ముంటే చూసుకో రమేష్ రెడ్డి..మరోసారి పిచ్చి ప్రేలాపనలు చేస్తూ ఊరుకోమంటూ ఘాటుగా హెచ్చర. నరెట్ల వీరారెడ్డి భూక్య గనియ కోట పుల్లారావు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్యం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన శివప్రసాద్


**చెరుకుపల్లి,జనవరి 13, (లక్ష్యం) :-**

పత్రిక సమాజంలో ఒక శక్తివంతమైన సమాచార మాధ్యమంగా పనిచేస్తుందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగానే సత్య ప్రసాద్ సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం రేపల్లె తన కార్యాలయంలో లక్ష్యం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ లో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను ఆశయాలను, అవసరాలను,ప్రభుత్వానికి చేరవేయడంలో పత్రిక రంగం కీలక పాత్ర పోషిస్తుందని, అలాగే ప్రభుత్వం తీసుకునే విధానాలు అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించి తెలియజేయడంలో కూడా పత్రిక వారధిగా నిలుస్తుంది అన్నారు. గ్రామస్థాయి సమస్యల నుండి రాష్ట్ర, జాతీయ స్థాయి అంశాల వరకు ప్రజల గలాన్ని పత్రిక బలంగా వినిపిస్తుందన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగవ స్తంభంగా పత్రిక వ్యవహరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకుపల్లి మండల లక్ష్యం రిపోర్టర్ వీరంకి వెంకట శివ



కేసన రామకృష్ణ గౌడ్ పంతాని సాయి యర్రగళ్ల ధర్మతేజ డొక్కు బుజ్జి తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి ఉత్సవాల వివరాలు





**కొండేపి జనవరి 13 లక్ష్యం న్యూస్**

సంక్రాంతి పర్వదిన వేడుకల సందర్భంగా నరసింహ స్వామి క్షేత్రం లో ఈనెల 14 నుండి 16 వరకు సంక్రాంతి ఉత్సవాలు జరుగుతాయని, కనుమ నాడు స్వామి వారి పుష్కరిణీ లో తెప్పోత్సవం నిర్వహిస్తారని, గ్రామోత్సవం పార్వేట ఉత్సవం సంబరంగా జరుపుకుంటారని ఎండోమెంట్ కార్యదర్శి తెలిపారు. వివరాల్లోకి వెళితే, సంక్రాంతి పండుగ సందర్భంగా పాత సింగరాయకొండ శ్రీ శ్రీ శ్రీ యోగానంద లక్ష్మి నారసింహ క్షేత్రం శ్రీ శ్రీ శ్రీ వరాహ లక్ష్మి నారసింహ స్వామి వారి దేవాలయం పర్యవేక్షణ లో ఈ నెల 14 తేదీ నుండి 16 వరకు ప్రత్యేక ఉత్సవాలు, విశేష పూజలు సాంప్రదాయ పోటీలు ఏర్పాటు చేసినట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి పాతకోట కృష్ణ వేణి మంగళ వారం ఒక ప్రకటన లో తెలిపారు. ఆ మేరకు కరపత్రం ద్వారా మూడు రోజుల సంక్రాంతి వేడుకలను వివరించారు. సంక్రాంతి ఉత్సవములలో భాగంగా దేవాలయం ప్రాంగణం లో భోగి పండుగ నిర్వహించడం జరుగుతుందన్నారు.సాయింత్రం 5 గంటలకు దేవాలయం ప్రాంగణం లో గోదాదేవి కళ్యాణ మహోత్సవం జరుగుతుందని వివరించారు. సంక్రాంతి ఉత్సవాలలో ప్రధానమైన స్వామి వారి పుష్కరిణీ తెప్పోత్సవం 16 వ తేదీ సాయింత్రం 5 గంటలకు ప్రారంభం అవుతుందని తెప్పోత్సవం అనంతరం రాత్రి 8 గంటలకు స్వామి వారి పార్వేట ఉత్సవం జరుగుతుందని ఆమె తెలిపారు. నరసింహ స్వామి భక్తులు సంక్రాంతి ఉత్సవాలలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కార్యనిర్వహణ అధికారి కృష్ణ వేణి పిలుపునిచ్చారు

## జనగణన పై వీక్షణ సమీక్ష సమావేశం

**బాపట్ల బ్యూరో జనవరి 13 లక్ష్యం న్యూస్:**

జనగణనపై గ్రామస్థాయి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం సూచనలు చేసిందని కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ పేర్కొన్నారు.మంగళవారం ఉదయం రాష్ట్ర సచివాలయం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి 2027కు జనగణన – (జనాభా లెక్కల సేకరణ) సంబంధించి కార్యక్రమాల నిర్వహణ పై ఇంచార్జి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్ .రావత్ అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు లతో, డిఆర్ఓ లు, మున్సిపల్ కమిషనర్లు తో జిల్లాల వారిగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అర్బన్ మండలాలకు చెందిన కొన్ని గ్రామాలు మున్సిపాలిటీ లో కలపడం వల్ల సంబంధిత గ్రామాల వారు కోర్టుకు వెళ్లడం జరిగిందని తెలిపారు.



అలాంటి గ్రామాలకు సంబంధించి మండల పరిధిలోనే చేయాలని కలెక్టర్ కు చూచించారు. స్థానిక కలెక్టరేట్ మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి నిర్వహించిన ఈ



సమావేశంలో జిల్లా కలెక్టర్ తో పాటుగా డి ఆర్ ఓ,జి గంగాధర్ గౌడ్, సి పి ఓ.ఏ.ఎస్.రాజు,జిల్లా కలెక్టరేట్ పర్యవేక్షకులు షఫి పాల్గొన్నారు,

## సంక్రాంతిన మాచర్ల శ్రీలక్ష్మీచెన్నకేశవుని కల్యాణం

**- 450 ఏళ్లకుపైగా జరుగుతున్న కల్యాణం**

**- ఏడాదిలో రెండు కల్యాణాలు జరగటం ఈ స్వామి ప్రత్యేకత**

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**

పల్నాటిలో చారిత్రక ప్రాశస్త్యం గల ఆలయం మాచర్ల శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయం. త్రేతాయుగంలో కార్తవీర్యార్జునుడు చెన్నకేశవస్వామిని ప్రతిష్టించాడని స్థల పురాణం. 12వ శతాబ్దంలో పల్నాటి బ్రహ్మనాయుడు పున:ప్రతిష్ట చేసి ఆలయాన్ని నిర్మించి, దళితులకు ఆనాడే దేవాలయ ప్రవేశం కల్పించి, విప్లవాత్మక మార్పుకు శ్రీకారం చుట్టాడు. చారిత్రక నేపథ్యం కలిగిన దేవాలయంలో ప్రతి ఏడాది బ్రహ్మోత్సవాలు ఘనంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలల్లో భాగంగా చైత్ర పౌర్ణమి రోజు శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణం జరుగుతుంది. అయితే మకర సంక్రాంతి రోజున రెండో మారు స్వామి వారి కల్యాణం జరగటం ఈ స్వామి ప్రత్యేకత.

**రెండో కల్యాణ చారిత్రక నేపథ్యం..**

సామాన్యశకం 1543లో పల్నాడు ప్రాంతం జంషీద్ కులీ కుతుబ్ షా పాలనలో ఉంది. ఇతడు గోల్కొండను పాలించిన కుతుబ్ షాహీ వంశానికి చెందిన రెండవ సుల్తాను. ఆ సమయంలో మాచర్ల సీమ(64 గ్రామలు)కు స్థలకరుణి(దేశపాండ్యా)గా సూరపరాజు వెంకట రాముడు ఉన్నారు. వెంకటరాముడు భార్య నాంచారమ్మలు చెన్నకేశవస్వామి భక్తులు. స్వామి కృప వలన రమణప్ప, సూరప్ప అను పుత్రులు, గుండాలమ్మ, లక్ష్మీదేవమ్మ(రాజ్యలక్ష్మీ) అను పుత్రికలు కలిగారు. అప్పుడప్పుడు తల్లిదండ్రులతో కలసి రాజ్యలక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయానికి వెళ్ళిన సమయంలో స్వామిని పెండ్లాడుతానంటూ చెప్పేది. ఆ బాలిక



చెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మీ మూలమూర్తులు

ముద్దుముద్దు మాటలకు తల్లిదండ్రులు ఎంతో సంతోషపడే వారు. బాలికకు 8 ఏండ్లు నిండాయి. 1550 మకర సంక్రాంతి రోజున రాజ్యలక్ష్మీ చెన్నుని ఆలయంలో స్నేహితురాండ్రతో ఆడుకొంటూ స్వామివారి గర్భాలయములోని వెళ్ళి కనపించకుండా పోయింది. ఇది ఎవరూ గమనించలేదు. పురోహితులు బాలిక ఆలయానికి రావటం గమనించారుగానీ, ఎటు వెళ్ళింది, ఏమైపోయిందనేది గమనించలేదు. ఎంత సేపటికి కుమార్తె ఇంటికి రాకపోవటంతో తల్లిదండ్రులు కంగారుపడి అన్ని ప్రాంతాలను వెదికారు. ఆరోజు రాత్రి లక్ష్మీదేవమ్మ తల్లిదండ్రులకు ఆకాశంలో కన్పించి మీ పూర్వజన్మ సుకృతం వలన మీకు పుత్రికనై జన్మించితిని, నేను లక్ష్మీదేవి అంశను, చెన్నకేశవస్వామి యందు ఐక్యము చెందాను, నాకై విచారించక, నా శిలావిగ్రహమును చేయించి, చెన్నుని ప్రక్క ఆలయం కట్టి, నన్ను ప్రతిష్ఠించి, శ్రీవారి కిచ్చి కల్యాణము చెయ్యమని, ప్రతి సంవత్సరము పుట్టింటి నుండి పసుపు కుంకుమ పంపాలని చెప్పినది. అనంతరం వెంకట్రాముడు ఆలయమును కట్టించి, రాజ్యలక్ష్మీ అమ్మ వారిని ప్రతిష్ఠించెను. ఆలయంలోని రాతి గజములు(ఏనుగుల) వద్ద నుండి ముఖమంటపము చుట్టూ రాతి ప్రాకారములున సింహద్వారమును నిర్మించెను. స్వామివారికిని, అమ్మవారికి మకర సంక్రాంతి యందు 5 రోజులు కల్యాణము జరిపిరి. అప్పటి నుండి సూరపరాజు వెంకట్రాముడు సంతతివారు ప్రతి సంవత్సరము మకర సంక్రాంతికి కల్యాణం జరుపుతూ వచ్చారు. అలా 415 సంవత్సరాల పాటు కల్యాణం జరపిస్తూ వచ్చిన సూరపరాజు వంశస్థులు 65 సంవత్సరాల కిందట కొన్ని అనివార్య కారణాలు వలన రాజ్యలక్ష్మీ అమ్మవారి కల్యాణ బాధ్యతలు అప్పటి మాచర్ల పట్టణంలో ప్రముఖ వైద్యులు సింగం శివయ్యకు అప్పగించెను. ఆనాటి నుండి సింగం వంశస్తులు ప్రతి ఏడాది మకర సంక్రాంతి నాడు పాతబజారు వాసవి అమ్మవారి ఆలయం పక్కనున్న లక్ష్మీదేవి మిద్దెల నందు అమ్మవారి కల్యాణం నిర్వహిస్తున్నారు.

**కల్యాణానికి ఏర్పాటు పూర్తి..**

సంక్రాంతి రోజు జరిగే శ్రీలక్ష్మీచెన్నకేశవస్వామి కల్యాణానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఏవో పూజల సైదయ్య తెలిపారు. లక్ష్మీదేవి మిద్దెలను శుభ్రం చేయించినట్లు చెప్పారు. పండుగ రోజున శ్రీచెన్నకేశవస్వామి, రాజ్యలక్ష్మీ అమ్మవార్ల కల్యాణోత్సవ విగ్రహాలు దేవాలయం నుండి లక్ష్మీదేవి మిద్దలకు వస్తాయని, ఇక్కడే కల్యాణం జరుగుతుందని తెలిపారు. సింగం గణపతి భార్య పద్మావతి, వడ్లపట్ల ఉదయ్‌సాయికిరణ్ భార్య ప్రత్యూష దంపతులు పీటలు పై కూర్చొని లక్ష్మీఅమ్మవారి కల్యాణం జరిపించనున్నారు. సంక్రాంతి రోజున రాత్రి 7 గంటలకు ప్రారంభమయ్యే స్వామి కల్యాణంలో భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆలయ ఏవో సైదయ్య కోరారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన

### తాతా ఏడుకొండలు, ఎస్సై టి అనిల్, ఎమ్మార్వో సిహెచ్ పద్మావతి



**చెరుకుపల్లి జనవరి 13 ( లక్ష్యం న్యూస్):-**

నిర్లక్ష్యానికి గురైన సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, ప్రభుత్వ దృష్టిని ఆకర్షించడంలో పత్రిక ప్రభావవంతమైన పాత్రను పోషిస్తుందని చెరుకుపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తాత ఏడుకొండలు అన్నారు. మంగళవారం రేపల్లె తన కార్యాలయంలో ఆయన లక్ష్యం దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తూ ఎప్పటికప్పుడు ప్రజల సమస్యలను తమ కథనాలతో పరిష్కార దిశగా పయనించడం ప్రశంసనీయమన్నారు. అదే విధంగా చెరుకుపల్లి ఎస్సై టి అనిల్ కుమార్, చెరుకుపల్లి మండల తాసిల్దార్ సిహెచ్ పద్మావతి, లక్ష్యం దినపత్రిక సంవత్సర క్యాలెండర్ను వారు కూడా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల లక్ష్యం దినపత్రిక రిపోర్టర్ వీరంకి వెంకట శివ కేసన రామకృష్ణ గౌడ్ కొపనాతి రాజశేఖర్ కాటూరి నాగేశ్వరరావు పేరం శంకర్ బాబు కాటూరి శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కట్టడాలను రెవిన్యూ అధికారులు కూల్చివేత




**జిన్నారం జనవరి 13 (లక్ష్యం ప్రతినిధి)**

జిన్నారం మండలం బొల్లారం నందుగల ప్రభుత్వ భూమి సర్వే నెంబరు 242 243 మొత్తము విస్తీర్ణం 0 39 గుంటలు అక్రమ నిర్మాణములు రెవెన్యూ పోలీస్ మరియు మున్సిపల్ అధికారుల సహకారంతో కూల్చివేయనైనది

## గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజునీ కలిసిన

### పటాన్చెరు బీ ఆర్ ఎస్ నాయకులు



**జిన్నారం జనవరి 13 ( లక్ష్యం ప్రతినిధి )**

మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గడ్డపోతారం మున్సిపాలిటీ బీఆర్ఎస్ నాయకులతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం శంభీపూర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగింది. మాజీ మంత్రి హరీశ్ రావు ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల, బీఆర్ఎస్ పార్టీ గడ్డపోతారం మున్సిపల్ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మరియు పటాన్ చెరువు నియోజకవర్గ ఇంచార్జ్ ఆదర్శ్ రెడ్డి అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ టికెట్లు పూర్తిగా సర్వే ఆధారంగా, గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే ఇవ్వడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త పార్టీ నియమాలు,



క్రమశిక్షణకు లోబడి పనిచేస్తూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని సూచించారు. ఇటీవల పార్టీ గుర్తు లేకుండా జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పట్టారని, అదే స్ఫూర్తితో కారు గుర్తుతో జరిగే రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మరింత ఘనమైన ఫలితాలు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ గ్రామపంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎక్కువ మంది సర్పంచులు గెలుపొందడం పార్టీ బలాన్ని స్పష్టంగా చూపిస్తోందని ఆయన తెలిపారు.అదే క్రమంలో పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేసి, సమష్టిగా పనిచేస్తూ బీఆర్ఎస్ పార్టీని ఘన విజయం దిశగా నడిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిన్నారం మాజీ జడ్పీటీసీ బాల్ రెడ్డి, గడ్డపోతారం మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి వెంకటేశం గౌడ్ మద్దూరి పెంటేష్ మరియు నార బోయిన కుమార్ బసెట్టి గారి వేణుగోపాల్ నార బోయిన నాగరాజు నార బోయిన శ్రీరాములు ధర్మయ్య మున్సిపాలిటీకి చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేస్తామని హామీ ఇచ్చారు.



## ట్రాఫిక్ ఏ సీ పి వెంకటరెడ్డి ని కలిసిన సామాజిక, పర్యావరణ - కోల రవీందర్ ముదిరాజ్

**కుత్బుల్లాపూర్ జనవరి 13 (లక్ష్యం ప్రతినిధి)**

వారాతపూసంత లలో ప్రతివారం వివిధ బస్తీలలో రోడ్లపై విచ్చలవిడిగా కూరగాయలు విక్రయిస్తూ రాకపోకలకు చాలా ఇబ్బంది కలిగిస్తున్నారు. ఉదాహరణకు సూరారం గ్రామానికి వెళ్లే రోడ్డు,సూరారం కాలనీ రోడ్డు, సాయిబాబా నగర్, వెళ్లే రోడ్డులో, ప్రతివారం గంటలకో ద్ధి,ట్రాఫిక్ జామ అవడంతో రాకపోగాలకు చాలా ఇబ్బంది కలుగుచున్నది,కావున వారిని కట్ట డి చేయాలని, ట్రాఫిక్ ఇబ్బంది జరగకుండా చూడాలని మరియు యువకులు బైకులకు సైలెన్సర్ లేకుండా శబ్ద కాలుష్యంతో వాహనాలు విపరీతమైన స్పీడ్ తో నడుపుచున్నారని ఆశబ్దం వల్ల వృద్ధులు చిన్నపిల్లలు భయపడి ఆసుపత్రుల పాలవుతున్నారని అట్టివారిని,మరియు నెంబర్లు లేని వాహనాలను, సీజ్ చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారని విజ్ఞప్తి చేయడం జరిగింది

# కౌసల్య కాలనీలో కోర్టు ధిక్కారం

- రోడ్డును ఆక్రమించి నిర్మించిన 5అంతస్తుల భవనం
- కోర్టు పరిధిలో కొనసాగుతున్న కేసు విచారణ
- దర్జాగా భవనం అద్దెకిచ్చి కోర్టు చట్టానికి అవమానం
- వెంటనే బేబీ కేర్ ట్రేడ్ లైసెన్స్ రద్దు చేయాలి..
- కోర్టు ధిక్కరించిన అక్రమ భవన నిర్మాణదారుడి పై చర్యలు తీసుకోవాలి
-ఆశా జ్యోతి ఉమెన్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల
- డిఎంహెచ్ఓకు ఫిర్యాదు చేసిన రమణి మాల్యాల డిమాండ్

**కుత్బుల్లాపూర్, జనవరి 13 (లక్ష్యం ప్రతినిధి ):** నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల కౌసల్య కాలనీలో అక్రమ నిర్మాణదారులు బరితెగించి గౌరవ న్యాయస్థానాలు ఉత్తర్వులు చట్టాలు ఉల్లంఘించి కోర్టును ధిక్కరించి దందాలు కొనసాగిస్తున్నారు అని ఆశాజ్యోతి ఉమెన్ నెట్వర్క్ ప్రెసిడెంట్ రమణి మాల్యాల ఆరోపించారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారికి (డిఎంహెచ్ఓ) ను కలిసిన రమణి మాల్యాల కౌసల్య కాలనీలో అక్రమంగా రోడ్డును ఆక్రమించి నిర్మించిన ఐదు అంతస్థుల భవనంపై కోర్టు పరిధిలో కొనసాగుతున్న విచారణ పూర్తికాకుండానే కోర్టు ఉత్తర్వులు ధిక్కరించి దందాలు కొనసాగిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రమణి మాల్యాల మాట్లాడుతూ.. నిజాంపేట్ సర్వేనెంబర్ 309 ( ఇంటి నెంబర్:1-68/1) బాచుపల్లి కౌసల్య కాలనీ నందు 110 గజాల్లో ఎటువంటి మునిసిపల్ అనుమతులు లేకుండా 20 ఫీట్ల రోడ్ ఆక్రమణ పై ఐదు అంతస్తుల భవనం నిర్మాణం పై 6-12-2024 లొ కోర్టులో కేసు విచారణలో ఉంది అని, వాల్మీకి ఓల్డ్ ఏజ్ హోం, బేబీ కేర్ హాస్పిటల్ వారు కోర్టు వివాదంలో ఉన్న భవనం అద్దెకు తీసుకుని తమ దందా జోరుగా సాగిస్తున్నారని తెలిపారు. ఈ భవనంపై కోర్టులో కేసు నడుస్తున్న సరే భవనం యజమాని కోర్టు చట్టాన్ని ధిక్కరించి హాస్పిటల్, ఓల్డ్ ఏజ్ హోమ్ కి అద్దెకి ఇచ్చి నెలకు లక్ష (1,00,000) రూపాయలు అద్దె వసూలు చేసుకుంటున్నారని, అది చట్టరీత్యా నేరం కాబట్టి కోర్టులో కేసు నడుస్తుండగా బిల్డింగు అద్దెకు తీసుకున్న డాక్టర్ పైన ,హాస్పిటల్ ట్రేడ్ లైసెన్స్ వెంటనే రద్దు చేసి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుకుంటున్నాను అన్నారు.



ట్రేడ్ లైసెన్స్ ను వెంటనే రద్దు చేసి, అక్రమ భవనంపై చర్యలు తీసుకోవాలి..: రమణి మల్యాల డిమాండ్...

హాస్పటల్ పెట్టిన డాక్టర్, ఓల్డ్ ఏజ్ హోం తాలూకా ట్రేడ్ లైసెన్స్ లు వెంటనే రద్దు చేయాలి అని,చట్టం మీద మర్యాద గౌరవం లేకుండా భయం లేకుండా బిల్డింగ్ అద్దెకి ఇచ్చినందుకు బిల్డింగ్ యజమానికి నోటీసులు ఇచ్చి వెంటనే హాస్పిటల్ ని ఖాళీ చేయించే విధంగా చర్యలు తీసుకోవాలని, హాస్పిటల్ కి సంబంధించిన డాక్టర్ కు సంబంధించిన ట్రేడ్ లైసెన్సులు అన్నీ కూడా వెంటనే రద్దు చేయాలని వెంటనే బిల్డింగ్ ని ఖాళీ చేయించాలని మా డిమాండ్ అని తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులు పంపిణీ చేసిన సర్పంచ్ నాగేశ్వరావు





**చల్లపల్లి జనవరి 13 లక్ష్యం న్యూస్**
పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని డొక్కు నాగేశ్వరరావు మంగళవారం నూతన దుస్తులను పంపిణీ చేశారు చల్లపల్లి మండలం మంగళాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో పంచాయతీ అధికారులు సిబ్బంది సర్పంచ్ డొక్కు నాగేశ్వరరావు పాల్గొనగా సర్పంచ్ చేతుల మీదగా పారిశుద్ధ్య కార్మికులకు నూతన దుస్తులను అందించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు అందరూ సంతోషంగా ఆరోగ్యవంతంగా ఉండాలని సంక్రాంతి పండుగను మంచి వాతావరణంలో జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పేర్ని మాధవేంద్రరావు లతోపాటు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## సంక్రాంతి సెలవుల్లో యువత షటిల్ పోటీల్లో పెద్దసంఖ్యలో పాల్గొనటం శుభ పరిణామం





- నియోజకవర్గ యువనాయకులు, గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు మండలి వెంకట్రామ్
- గాంధీ క్షేత్రంలో నియోజకవర్గ స్థాయి షటిల్ పోటీలు ప్రారంభం
- పోటీల్లో పాల్గొన్న 32 జట్లు

**అవనిగడ్డ: జనవరి 13 లక్ష్యం న్యూస్**
సంక్రాంతి సెలవుల్లో యువత షటిల్ పోటీల్లో పెద్దసంఖ్యలో పాల్గొనటం శుభ పరిణామం అని గ్రామీణ యువజన వికాస సమితి అధ్యక్షులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. సోమవారం సాయంత్రం అవనిగడ్డ గాంధీ క్షేత్రంలో వెంకట్రామ్ ఆధ్వర్యంలో నియోజకవర్గ స్థాయి షటిల్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. గ్రామీణ యువజన వికాస సమితి, గాంధీ క్షేత్రం కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పోటీలను వెంకట్రామ్ ప్రారంభించారు. నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి 32జట్లు పోటీలకు విచ్చేయగా ఉత్సాహంగా పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, టీడీపీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, డీసీ వైస్ చైర్మన్ బచ్చు రఘునాథ ప్రసాద్, లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, జిల్లా కర్రసాము అసోసియేషన్ చైర్మన్ సింహాద్రి పవన్, ఉపాధ్యక్షులు కొండవీటి పాండురంగారావు, పిఎసిఎస్ చైర్మన్లు యలవర్తి చిన్నా, యర్రంశెట్టి సుబ్బారావు, జనసేన కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, మాజీ ఎంపీపీ బండే కనకదుర్గ, ఆసుపత్రి డైరెక్టర్ బచ్చు కృష్ణకుమారి, కూటమి నాయకులు గుడివాక శివరావు, బచ్చు శ్రీహరి, యలవర్తి ఆది, కాగిత రామారావు, బొప్పన వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు, రేపల్లె రవీంద్ర, వెంకటేశ్వరమ్మ, పులిగడ్డ బాలు శ్రీనివాస్, దేగల రాఘవ, కమ్మిలి సాయి భార్గవ, గరికపాటి శ్రీను, వ్యాయామ ఉపాధ్యాయులు గరికపాటి మారుతీ, బడే వెంకటేశ్వరరావు, తోట నవీన్, ఎం.ఉదయ్, దోవా శేషగిరి, గోవర్ధన్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కలెక్టర్లతో మాట్లాడిన కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్








**మచిలీపట్నం జనవరి 13 లక్ష్యం న్యూస్**
ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి ఛైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య మంగళవారం సాయంత్రం విజయవాడ నుంచి కృష్ణా, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్లు, ఇతర ఉన్నతాకారులతో కొల్లేరు సరస్సు పరిరక్షణకు చర్యలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో నగరంలోని తన క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. కొల్లేరు సరస్సు పరిరక్షణలో భాగంగా కాలుష్యాన్ని అరికట్టడం, నీటి నాణ్యతను మెరుగుపరచడం, సిల్టేషన్ నివారణ, జీవవైవిధ్యాన్ని కాపాడడం వంటి అంశాలపై ఛైర్మన్ చర్చించారు. కలెక్టర్ తో పాటు వీడియోకాన్ఫరెన్స్ లో కైకలూరు వైల్డ్ లైఫ్ మేనేజ్మెంట్ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కేవీ రామ లింగాచార్యులు, గుడివాడ డి ఎల్ పి ఓ జి సంపత్ కుమారి పాల్గొన్నారు.



## జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

**మచిలీపట్నం: జనవరి 13, లక్ష్యం న్యూస్**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. భోగభాగ్యాలనిచ్చే భోగి, సరదాలు పంచే సంక్రాంతి వేడుక ప్రజలందరికీ మరింత ఆనందం పంచాలని ఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ మన సంప్రదాయాలకు, సంస్కృతికి ప్రతీక అని, ఈ పండుగ అందరిలో స్నేహభావం, సంతోషం, శ్రేయస్సు తీసుకురావాలని, పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని అన్నారు.

## యన్ టీ ఆర్ జిల్లా పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో ఘనంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ



**ఎన్టీఆర్ జిల్లా ,ఏ కొండూరు జనవరి: 13 (లక్ష్యం ప్రతినిధి)**
తిరువూరు యన్ టీ ఆర్ జిల్లా ఏ కొండూరు మండలం కంభంపాడు లో క్రికెట్ టోర్నమెంట్ సీపీ రాజశేఖర్ఆ బాబు ఆదేశాల మేరకు డీసీపీ లక్ష్మి నారాయణ పర్యవేక్షణ లో ఏసీపీ ప్రసాదరాజు మరియూ సీఐ గిరిబాబు ఆధ్వర్యంలో హెల్మెట్ మరియూ డ్రగ్స్ నివారనే ద్యేయంగా యువత ఈ సంక్రాంతి సందర్భంగా పేకాటలు కోడిపందాలు లాంటి వ్యసనాలకు బానిసలు కాకుండా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం మరియూ టెన్నిస్, వాలీబాల్, షెటిల్ లాంటి ఆటలు ఆడటం ద్వారా వారిలో నైపుణ్యతను పెంచడం మాత్రమే కాకుండా ఈనాటి యువతకి ఇదొక ఆదర్శ మార్గంగా ఎంచుకోవడం అనేది అభినందించదగ్గ విషయం అని, యువత ప్రయాణం చేసేటప్పుడు హెల్మెట్ తప్పనిసరి గా ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని చెడు అలవాట్లకీ దూరంగా ఉండాలని ఈ సందర్భంగా సీఐ గిరిబాబు అన్నారు. అనంతరం నియోజకవర్గ ప్రజలందరికి ముందుగా భోగి, సంక్రాంతి, కనుమ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో ఏ కొండూరు ఎస్ ఐ గంధం మహాలక్ష్మడు, గ్రామస్థులు గ్రామ యువత క్రికెట్ క్రీడాకారులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి కొల్లు రవీంద్ర



**మచిలీపట్నం జనవరి 13 లక్ష్యం న్యూస్**
సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర గనులు భూగర్భవనరులు ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర జిల్లా ప్రజలందరికీ, ప్రజా ప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటా ఆనందం వెల్లివిరియాలని, రైతులు పాడి పంటలతో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మన సంస్కృతీ, సంప్రదాయాలు ప్రతిబింబించే అచ్చ తెలుగు పండుగ అని.. ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సంక్రాంతి ఆటల పోటీలను జయప్రదం చేయండి

**మొవ్వ జనవరి 13 లక్ష్యం న్యూస్**
మొవ్వ మండలం అవిరిపూడి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా), కృష్ణాజిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు), ఎ పి కౌలు రైతు సంఘం, వ్యవసాయ కార్మిక సంఘం అవిరిపూడి గ్రామ కమిటీల ఆధ్వర్యంలో జనవరి16వ తేదీ శుక్రవారం కనుమ పండుగ రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు స్థానిక పాల కేంద్రం వద్ద మహిళలకు ముగ్గులు, చిన్నారులకు కుర్చీలాట, యువతీ యువకులకు పరుగు పందెం, ఆట-పాట తదితర ఆటల పోటీలు నిర్వహించబడుతున్నాయి. కావున అవిరిపూడి గ్రామ మహిళలు, చిన్నారులు, యువతీ యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ పోటీలను జయప్రదం చేయాలని కోరుచున్నాము. ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు పాల్గొన్న వారికి కన్సలేషన్ బహుమతులు అందజేయ బడనున్నట్లు శీలం శ్రీవిద్య లోకేశ్వరి,ఐద్వా అధ్యక్షురాలు ఏనుగు శ్రీనివాసరావు (కొండ) ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చేబ్రోలు కోటేశ్వరావు, ఎ పి కౌలు రైతు సంఘం అధ్యక్షులు జొన్నలగడ్డ భాస్కరరావు ,ఎ పి వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు,శీలం నారాయణరావు ,ఎ పి వ్యవసాయ కార్మిక సంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు. లు కోరారు.


## విలేఖరి మృతికి కలెక్టర్ సంతాపం



**బాపట్ల బ్యూరో జనవరి13 లక్ష్యం న్యూస్:**
విశాలాంధ్ర బ్యూరో కాగిత ప్రశాంత్ అకాల మరణం పట్ల జిల్లా కలెక్టర్ డా. వి. వినోద్ కుమార్ ప్రగాఢ సంతాపం తెలిపారు. ఆయన జర్నలిజం రంగానికి చేసిన సేవలను కొనియాడుతూ, మృతుని కుటుంబానికి సానుభూతి వ్యక్తం చేశారు. అలానే ఉమ్మడి ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి గూడూరి శివరామ ప్రసాద్ కూడా ప్రశాంత్ భౌతిక కాయానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ కాగిత ప్రశాంత్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఎంతో బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని కోరుకుంటు వారి కుటుంబ సభ్యులకు చీరాల నియోజకవర్గం జనసేన పార్టీ తరఫున ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఇంకా పలువురు విలేకరులు, ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులు తదితరులు ఘన నివాళులర్పించారు.

## అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు

**అసత్య ప్రచారాలకు తావులేదు మంగళగిరిలో మద్యం దుకాణాలపై కఠిన నిఘా : ఎక్సైజ్ ఇన్స్పెక్టర్**



**మంగళగిరి జనవరి 13 ( లక్ష్యం న్యూస్)**
మంగళగిరి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో అక్రమ మద్యం విక్రయాలు, బెల్ట్ షాపుల నియంత్రణకు కఠిన చర్యలు చేపట్టినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. వీరాంజనేయులు తెలిపారు. గత సంవత్సరం 2025లో మొత్తం 51 బెల్ట్ షాప్ కేసులు నమోదు చేసి 51 మందిని అరెస్టు చేయడంతో పాటు 103 లీటర్ల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించిన వారిపై 32 కేసులు నమోదు చేయగా, 90 మంది ముద్దాయిలను సంబంధిత తహసీల్దార్ వద్ద బైండోవర్ చేసినట్లు చెప్పారు..2026 సంక్రాంతి పండుగ సందర్భంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఎస్ఐలు, సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మద్యం దుకాణాలు, బార్లపై నిరంతర నిఘా కొనసాగిస్తూ సమయపాలన కచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతిరోజూ ప్రతి మద్యం దుకాణం, బార్ను తనిఖీ చేసి వివరాలను ఏపీ ఎక్సైజ్ యాప్లో నమోదు చేస్తున్నట్లు వెల్లడించారు.ఎక్కడైనా బెల్ట్ షాపులు లేదా మాదకద్రవ్యాల సమాచారం ఉంటే మంగళగిరి ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్కు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు.ఇటీవల కొన్ని సోషల్ మీడియా వేదికల్లో మంగళగిరిలో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయని, మద్యం దుకాణాలు, బార్లు సమయపాలన పాటించడం లేదని జరుగుతున్న ప్రచారం అసత్యమని, అందులో ఎలాంటి వాస్తవం లేదని ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ జి. వీరాంజనేయులు స్పష్టం చేశారు.

## స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలిగించుకోవాలి : మున్సిపల్ కమీషన్ వేణుబాబు



మున్సిపల్ కమీషన్ వేణుబాబు

**మాచర్ల లక్ష్యం ప్రతినిధి:**
పట్టణంలో ప్రధాన రహదారిలో హైవే రోడ్డు పనులు ప్రారంభమవుతున్నాయని మున్సిపల్ కమీషనర్ వేణుబాబు తెలిపారు. ప్రధాన రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలకు పాల్పడిన వారు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలని సూచించారు. హైవే రోడ్డు పనులు ప్రారంభమైన తర్వాత ఆక్రమణలను జెసిబిలతో తొలిగిస్తే ఎక్కువ నష్టం జరుగుతుందని, కావున ఎవరికి వారు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించుకోవాలన్నారు.

## అనాధలకు అన్నదానం



**చీరాల జనవరి 13 లక్ష్యం న్యూస్:**
అనాధలను ఆదుకోవడం అందరి బాధ్యత అంటూ బట్ట మోహన్ రావు పుష్పల్లీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మోహన్ మండలంలోని దేవాంగ పురి పంచాయతీలో గల శివాలయంలో మంగళవారం గుంటూరు వాస్తవ్యులు అంచశరత్ బాబు జ్ఞాపకార్థం వారి సతీమణి అరుణ కుమారి, కుమార్తె ప్రబంధ, కుమారుడు అనిరుద్ ఆర్థిక సహాయంతో 70 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అంతేకాక అమెరికా వాస్తవ్యులు బట్ట తులసి శ్రీనివాసరావు అందించిన ఆర్థిక సహాయంతో పేస్టులు, సబ్బులు, టూత్ బ్రష్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు గుత్తి పరంజ్యోతి, రోహిణి కుమార్, సుబ్బారావు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గూడవల్లి గేవా ఆధ్వర్యంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు





**చెరుకుపల్లి జనవరి 13 ( లక్ష్యం న్యూస్):-** సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబిచేలా జరుపుకునే పండుగ సంక్రాంతి అని గూడవల్లి గ్రామ గౌడ సంఘం వారు అన్నారు. మండలంలోని గూడవల్లి గౌడ పాలెం లో గేవా ఆధ్వర్యంలో మంగళవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా గౌడ సంఘం వారు మాట్లాడుతూ మన సాంప్రదాయాలను, సంస్కృతిని రాబోయే తరాలకు పరిచయం చేయాలనే ఉద్దేశంతోనే సంక్రాతి సంబరాలను నిర్వహిస్తున్నామన్నారు.యువత ఉత్సాహంగా చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకునే విధంగా, ముగ్గులు పోటీలు,తాడు లాగుట, తొక్కుడు బిళ్ళ, ఏడు పెంకుల ఆట, కుర్చీలాట, కర్ర సాము, గాలిపటాల, లెమన్ అండ్ స్పూన్, ఆటలతో ఎంతో ఉత్సాహంగా పోటీలు జరిగాయి. అనంతరం పోటీల్లో గెలిచిన వారికి బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో రాయన కృష్ణారావు వీరంకి బుల్లయ్య పరిస శ్రీనివాసరావు రాయన రామారావు కేసన రవికిరణ్ వీరంకి రాంబాబు రాయన రాంబాబు దాసరి వెంకటరత్నం వీరంకి సాంబశివరావు కేసన్న సత్యనారాయణ వీరంకి వెంకట శివ పాగోలు కోటేశ్వరరావు ఉయ్యూరు సుబ్బారావు రాయన రామకృష్ణ గౌడ సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# హృద్రోగికి ఆర్థిక సాయం



**టంగుటూరు జనవరి 13 లక్ష్యం న్యూస్:** హృదయ సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ వైద్యశాలలో చికిత్స పొందుతున్న వ్యక్తికి యూత్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ వారు ఆర్థిక సాయం అందించారు.వివరాల్లోకి వెళితే స్థానిక అరుంధతి నగర్ కు చెందిన జెండా మదన్ కొంతకాలంగా హృద్రోగ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నారు, పరిస్థితి విషమించటంతో సదరు వ్యక్తిని చికిత్సకై వైధ్యశాలకు తరలించారు. సమాచారం అందుకున్న ఆర్గనైజేషన్ వారు 8వేల రూపాయలు వైద్య ఖర్చులు నిమిత్తం అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్గనైజేషన్ సభ్యులు దేవరపల్లి చంద్రశేఖర్,పొదిలి శశి కుమార్,గరికముక్కల మూర్ధ,కొమ్ము మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం







**చిలకలూరిపేట,జనవరి - 13 (లక్ష్యం న్యూస్)** శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆదేశాల మేరకు టీడీపీ పట్టణ అధ్యక్ష,కార్యదర్శులు గుడ్ మార్నింగ్ చిలకలూరిపేట కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం ఉదయం 6-30 గంటల నుంచి 8-00 గంటల వరకు జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, 22వ వార్డులో క్లస్టర్,యూనిట్, అధ్యక్ష,కార్యదర్శులు,బూత్ కన్వీనర్లు మరియు ముఖ్య నాయకులను కలుపుకొని పర్యటిస్తూ స్థానికంగా ఉన్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది.వార్డులో కావలసిన రోడ్లు,డ్రైన్లు నోట్ చేసుకొని శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకువెళ్తామని తెలియజేశారు.కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జీ కొత్త కోటేశ్వరరావు,క్లస్టర్ ఇంచార్జీ షేక్ మస్తాన్ వలి,కో క్లస్టర్ సయ్యద్ వాహబ్,కనమర్లపూడి రమేష్,షేక్ ముస్తఫా,షేక్ గోల్డ్ సుభాని,శిఖ నాగరాజు,రాచుమల్లు సూర్యారావు ,మద్ది వెంకట అప్పారావు,బడేమియా, వరికూటి శ్రీకాంత్, నరవర్య బాలాజీ సింగ్, షేక్ అబ్దుల్లా,షేక్ బాజీ బాషా, 22వ వార్డు సభ్యులు కౌన్సిలర్ కూనల ప్రమీల, వార్డు ప్రెసిడెంట్ గోపిదేశి శివ,సెక్రెటరీ మద్ది గురునాథం,క్లస్టర్ ఇంచార్జి కొత్త కోటేశ్వరరావు,మద్ది బోయిన శివ,గాలం ప్రసాద్, వర్జబోయిన శంకర్,యలగాల వెంకటేశ్వర్లు, గోవిందరాజు,శ్రీకాంత్, చెంచారావు,గోపిదేశి రామాంజి, గాలం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలు సంక్రాంతి శోభతో విలసిల్లాలి

## -అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్












- మాచవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు
- ఘనంగా మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకలు
- రెడ్రౌతు కృష్ణబాబు ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు
- నిరుపేదలకు బియ్యం సహాయం

**కోడూరు: జనవరి 13 లక్ష్యం న్యూస్** గ్రామాలు సంక్రాంతి శోభతో విలసిల్లాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ ఆకాంక్షించారు. సోమవారం రాత్రి కోడూరు మండలం మాచవరంలో స్వర్గీయ మండలి వెంకట కృష్ణారావు శత జయంతి వేడుకల సందర్భంగా సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. జనసేన పార్టీ నాయకులు రెడ్రౌతు కృష్ణబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, ఆత్మీయ అతిధిగా విచ్చేసిన రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు నిర్వాహకులతో కలిసి సభా వేదికపై ఎంవీ కృష్ణారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ మాట్లాడుతూ ఇంటిల్లిపాదీ మహిళలు, పిల్లలు పిండివంటలతో సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగ ప్రజలందరి జీవితాల్లో నవ క్రాంతులు, నూతన కాంతులు వెదజల్లాలని ఆకాంక్షించారు. ప్రజలందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు సంక్రాంతి సందర్భంగా గ్రామగ్రామాన ముగ్గుల పోటీలు, షటిల్ పోటీలు, వంటల పోటీలు నిర్వహించి ప్రజలందరినీ భాగస్వాములను చేయటం అభినందనీయం అన్నారు. ఈ గ్రామంలో సంక్రాంతి సంబరాలు, ముగ్గుల పోటీలు భారీ ఎత్తున నిర్వహించటంతో పాటు, పేదలకు సహాయ కార్యక్రమం నిర్వహించిన రెడ్రౌతు కృష్ణబాబును ఎమ్మెల్యే అభినందించారు. రాజకీయాలను సమాజ సేవ కోసం వినియోగించి, ఆర్ధజనులను ఆదుకుంటూ, కష్టాల్లో ఉన్న వారికి అన్న, వస్త్రాలు, నీడ అందించి అండగా నిలవాలనే సమున్నత ఆశయంతో సేవ చేసి దివిసీమ పునర్నిర్మాతగా, ఆర్త జన బంధువుగా ఖ్యాతి గడించిన మండలి వెంకట కృష్ణారావు స్ఫూర్తితో నేటి యువనాయకులు ముందుకు సాగి ప్రజల అభిమానం చూరగొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీల విజేతలకు ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, చైర్మన్ చిలకలపూడి పాపారావు చేతులమీదుగా రెడ్రౌతు కృష్ణబాబు ఆధ్వర్యంలో బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి విజేత రెడ్రౌతు తిరుపతమ్మకు ఎల్ఈడీ టీవీ, రెండవ బహుమతి విజేత కూరాకుల ప్రణీతకు మిక్సీ, మూడవ బహుమతి విజేత నంబూరు పద్మజకు గ్రైండర్, పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ 150మందికి కుక్కర్లు అందచేశారు.ముందుగా ముగ్గుల పోటీలను ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ కుమార్తె శీలం కృష్ణప్రభ, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ సతీమణి మండలి సాయి సుప్రియ సందర్శించి మహిళలను అభినందించారు. మండలి వెంకట కృష్ణారావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ముగ్గుల పోటీల్లో మహిళలు నియోజకవర్గం నలుమూలల నుంచి 350మందికి పైగా తరలివచ్చి అద్భుతమైన రంగవల్లులు తీర్చిదిద్దారు. బహుమతి ప్రదానోత్సవం అనంతరం సభా వేదికపై అతిధులను రెడ్రౌతు కృష్ణబాబు, జనసేన పార్టీ గ్రామ అధ్యక్షులు కూరాకుల చంద్రశేఖర్ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, గాంధీ క్షేత్రం కార్యదర్శి మత్తి శ్రీనివాసరావు, లంకమ్మ దేవస్థానం చైర్మన్ అన్నపరెడ్డి వెంకటస్వామి, జనసేన పార్టీ సీనియర్ నాయకులు బచ్చు వెంకట్ నాథ్ ప్రసాద్, గుడివాక శివరావు, సింహాద్రి పవన్, బండ్రెడ్డి హరి, కొల్లి వెంకటేశ్వరరావు (చినబాబు), పార్టీ మండల అధ్యక్షుడు, సొసైటీ చైర్మన్ మర్రె గంగయ్య, సొసైటీ చైర్మన్లు పూతబోయిన కరుణకుమార్, కోట సుబ్బారావు, సర్పంచులు కనగాల వెంకటేశ్వరరావు, యర్రంశెట్టి శ్రీదుర్గ, దామోదర్, కోడూరు టౌన్ అధ్యక్షులు కోట రాంబాబు, కూటమి నాయకులు తోట రాంబాబు, జరుగు పోతురాజు, పూతబోయిన సీతారత్న సాయిబాబు, కాగిత రామారావు, బచ్చు వెంకటేష్, బాదర్ల లోలాక్షుడు, యలవర్తి ఆది, టీడీపీ గ్రామ అధ్యక్షులు కూరాకుల శివప్రసాద్, శివయ్య, పెద్ద సంఖ్యలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# నిభానుపూడి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి












- పారిశుధ్య అభివృద్ధి పనులు విజయవంతం
- స్వచ్ఛభారత్ స్వచ్ఛ చల్లపల్లి స్ఫూర్తితో స్వచ్ఛత వైపు అడుగులు

**పామర్రు జనవరి 13 లక్ష్యం న్యూస్** కృష్ణా జిల్లా పామర్రు మండలం నిభానుపూడి గ్రామంలో స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి, పారిశుధ్య పనులు విజయవంతంగా చేపట్టబడ్డాయి. గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ సచివాలయం పరిసరాలు, ప్రజా భవనాల చుట్టూ ఉన్న పొదలు, చెత్తను జేసీబీ సహాయంతో తొలగించారు. పాడైపోయిన గోడలకు రంగులు వేసి, స్వచ్ఛతపై అవగాహన కలిగించే గోడచిత్రాలు, నినాదాలు ఆకర్షణీయంగా చిత్రించారు. గ్రామ ప్రవేశ ద్వారాల వద్ద "ఔవశ్రీషశీఎవ ాశీ స్వచ్ఛ కృష్ణ-స్వచ్ఛ నిభానుపూడి" అనే బోర్డులు ఏర్పాటు చేసి, గ్రామ స్వచ్ఛతకు ప్రతీకగా నిలిచేలా చేశారు.అలాగే, చెత్త సేకరణ, పరిసరాల శుభ్రత, డ్రైనేజీ ప్రాంతాల శుభ్రపరిచే పనులు సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ ప్రజలు, పారిశుధ్య కార్మికులు, గ్రామపంచాయతీ సిబ్బంది సంపూర్ణ సహకారం అందించారు.స్వచ్ఛ సంక్రాంతి కార్యక్రమం ద్వారా నిభానుపూడి గ్రామం మరింత శుభ్రంగా, ఆరోగ్యవంతంగా మారిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తూ, స్వచ్ఛ గ్రామం ఆరోగ్యవంతమైన గ్రామం లక్ష్యాన్ని సాధించేందుకు గ్రామపంచాయతీ కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు. జిల్లా పంచాయతీ అధికారి డాక్టర్ అరుణ ఆదేశాల మేరకు సర్పంచ్ డెక్క కృష్ణ వేణి సహకారంతో పంచాయతీ కార్యదర్శి కొప్పుల అమర్నాథ్ పర్యవేక్షణలో పంచాయతీ ప్రజలు స్వచ్ఛత వైపు అడుగుల వేయడంతో పాటు గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నారు వారు చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమాలను గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు అభినందిస్తూ వారి స్వచ్ఛత వైపు అడుగులు వేసి గ్రామాన్ని సుందర గ్రామం గా తీర్చిదిద్దాలని కోరుతున్నారు పంచాయతీ కార్యదర్శి కొప్పుల అమర్నాథ్ స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టడమే కాకుండా పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత శుభ్రత పై గ్రామ ప్రజలలో అవగాహన పెంపొందిస్తూ అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు వారు చేపట్టిన స్వచ్ఛ కార్యక్రమాలు విజయవంతం కావాలని అందరూ ఆకాంక్షిద్దాం

# నేతను నేస్తం పథకానికి నిధులు విడుదల చేయాలి

## న్యాయవాది కొసనం శ్రీనివాసరావు

### చేనేతలకు ఎమ్మెల్సీ కేటాయించాలంటూ డిమాండ్

**మంగళగిరి జనవరి 13 ( లక్ష్యం న్యూస్)**

చేనేత కార్మికుల ప్రయోజనార్థం నేతన్న నేస్తం పథకం అమలుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తక్షణమే నిధులు విడుదల చేయాలని ప్రముఖ న్యాయవాది కొసనం శ్రీనివాసరావు కోరారు. ఈ మేరకు మంగళవారం సాయంత్రం మంగళగిరి పట్టణంలోని ప్రెస్ క్లబ్ నందు ఆయన మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. నేతన్న నేస్తం పథకానికి రేపు సాయంత్రం లోపు నిధులు విడుదల చేయాలని అన్నారు. లేని పక్షంలో మంగళగిరిలోని నేతన్న సర్కిల్ వద్ద గాంధీ మార్గంలో సత్యాగ్రహం చేపడతానని స్పష్టం చేశారు. గతంలో నేతన్న నేస్తం పథకం క్రింద లబ్ధి పొందిన చేనేత కార్మికులతో కలిసి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు ఆయన తెలిపారు. మంగళగిరి నియోజకవర్గంలో చేనేతలను ఉద్ధరిస్తామంటూ నారా లోకేష్




ఎన్నికలకు ముందు హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గెలిచిన తర్వాత పట్టించుకోవటం లేదని విమర్శించారు. అభివృద్ధి అంతా కూడా గతంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు జరిగినటువంటి అభివృద్ధి తప్ప కొత్తగా ఒక వంద పడకల హాస్పిటల్ మాత్రమే నిర్మాణం జరుగుతుంది. తప్ప మిగిలిన పనులేమీ లేవని అన్నారు.మంగళగిరి నియోజకవర్గంలో ఎక్కడా కూడా ఒక రోడ్డు గాని ఒక భవనం గాని నిర్మించిన దాఖలాలు లేవని విమర్శించారు.

### చేనేత నాయకులకు ఎమ్మెల్సీ కేటాయించాలి

మంగళగిరిలో టిడిపిలో ఉన్న ఒక పద్మశాలి నాయకుడికి ఎమ్మెల్సీ గా పదవిని కేటాయించాలని డిమాండ్ చేశారు.చేనేత పరిశ్రమ సంక్షోభంలో ఉంది ఈరోజు చేనేత కులవృత్తిగా గలిగినటువంటి పద్మశాలీలు ఉపాధి లేక ఇబ్బంది పడుతున్నటువంటి పరిస్థితి నెలకొంది అన్నారు. వస్త్ర ఉత్పత్తి రంగంలోమా కులస్తులు ఉపాధి పొందాలంటే ప్రభుత్వం ఉచితంగా కార్మికులకు చేనేత సహకార సంఘాలుగా మార్చి వాటిల్లో మరమగ్గాలు స్థాపించుకోవడానికి అవకాశం కల్పించాలి అని తెలిపారు.

# టిడ్కో సముదాయాన్ని మరో పట్టణంగా మారుస్తాం : ప్రత్తిపాటి

- భవిష్యత్ లో ప్రజలు మినీ చిలకలూరిపేటను చూస్తారు.
- 2026లో ప్రజలు చంద్రబాబు నాయకత్వ సుస్థిరాభివృద్ధి ఫలాల్ని అందుకుంటారు.
- టిడ్కో సముదాయంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో మాజీమంత్రి ప్రత్తిపాటి.
- పలు పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేసి, కార్యక్రమ నిర్వాహకుల్ని, మహిళల్ని పేరుపేరునా అభినందించిన ఎమ్మెల్యే.



**చిలకలూరిపేట,జనవరి -13 (లక్ష్యం న్యూస్)**

సమీపంలోని టిడ్కో గృహ సముదాయాన్ని మరో పట్టణంగా తీర్చిదిద్దుతామని, భవిష్యత్ లో నియోజకవర్గ ప్రజలు మరో మినీ చిలకలూరిపేటను చూస్తారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. స్థానిక టిడ్కో గృహ సముదాయంలో నిర్వహించిన ప్రభుత్వ సంక్రాంతి సంబరాలకు ప్రత్యేక అతిథిగా ప్రత్తిపాటి హాజరయ్యారు. ఈ సందర్భంగా భోగి మంటలు వేసి సంబరాలు ప్రారంభించారు. హరిదాసుల కీర్తనలు ఎంతో ఆకట్టుకున్నాయి. చిన్నారులకు భోగి పండ్లు వేసిన ప్రత్తిపాటి అనంతరం సంక్రాంతి సంబరాలలో భాగంగా నిర్వహించిన షటిల్, లెమన్ స్పూన్, రన్నింగ్, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం పండగ ఏర్పాట్లు చేసిన నిర్వాహకుల్ని అభినందించి, సభను ఉద్దేశించి మాట్లాడారు.

### గత ఐదేళ్లూ ప్రజలకు సంతోషాలు, సంబరాలు లేవు అన్నీ కక్షసాధింపులు,బెదిరింపులు,దోపిడీలే.

2014-19లో టీడీపీ ప్రభుత్వంలో 52 ఎకరాల్లో నిర్మించతలపెట్టిన టిడ్కో గృహ సముదాయం సకల హంగులతో అందుబాటులోకి వచ్చిందని, కూటమిప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపినందునే ఇది సాధ్యమైందని ప్రత్తిపాటి చెప్పారు.గత ఐదేళ్లలో ప్రజలు సంక్రాంతి ఇతర సంబరాలు,సంతోషాలకు దూరమయ్యారని, కక్షసాధింపులు బెదిరింపులు దోపిడీలతో నిత్యం బిక్కుబిక్కుమంటూ నరకయాతన అనుభవించారని ప్రత్తిపాటి పేర్కొన్నారు. 2025 సంవత్సరం రాష్ట్ర నాయకత్వ ప్రతిభను, సామర్థ్యాన్ని ప్రపంచానికి సరికొత్తగా పరిచయం చేసిందని,రాష్ట్రాన్ని పెట్టుబడుల ప్రవాహంలో ముంచెత్తిందని ప్రత్తిపాటి తెలిపారు. 2026లో ప్రజలు చంద్రబాబు పాలనా సంస్కరణల్లో సరికొత్త వేగాన్ని చూస్తారని,సుస్థిర ఆర్థికాభివృద్ధితో ప్రభుత్వ సేవలు,పథకాలలో మెరుగైన పనితీరుతో ప్రజలకు మరిన్ని విస్తృత ప్రయోజనాలు అందుతాయని ప్రత్తిపాటి ఆశాభావం వ్యక్తంచేశారు. అదేవిధంగా 2027లో ప్రజారాజధాని అమరావతి నిర్మాణ ఫలాలు పోలవరం జలాలు ఏపీ ప్రజలకు సంక్రాంతి కానుకలుగా అందుతాయన్నారు.

### మహిళలు తప్పకుండా సరస్ ను సందర్శించాలి

స్వయం సహాయక సంఘాల మహిళలతో పాటు సాధారణ మహిళలు కూడా కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గుంటూరులో ఏర్పాటు చేసిన జాతీయస్థాయి ప్రదర్శన సరస్ (సేల్ ఆఫ్ ఆర్టికల్స్ ఆఫ్ రూరల్ ఆర్టిసన్స్) ను వీక్షించాలని, వివిధ రాష్ట్రాలకు చెందిన మీలాంటి మహిళలు తయారుచేసిన ఉత్పత్తులు, వస్తు ప్రదర్శనల్ని తప్పకుండా చూడాలని, సాంస్కృతిక కార్యక్రమాలు కూడా తిలకించాలని ప్రత్తిపాటి సూచించారు. కేంద్రమంత్రి పెమ్మసాని కృషితో దిల్లీలో ఏర్పాటుకావాల్సిన జాతీయస్థాయి ప్రదర్శన మన గుంటూరుకు వచ్చిందన్నారు.దేశంలోని స్వయం సహాయక సంఘాల మహిళల సొంత ఉత్పత్తుల్ని చూడటానికి రెండు కళ్లూ సరిపోవన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్,టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు,మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా,మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని,పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్,ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ ఉపాధ్యక్షులు మురకొండ మల్లిబాబు, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు,మున్సిపల్ కౌన్సిలర్లు,తెలుగు మహిళా

# శ్రీ చండీయాగ మహా పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్న :మాజీ మంత్రి ప్రత్తిపాటి





**చిలకలూరిపేట, జనవరి -13 (లక్ష్యం న్యూస్)**

గుంటూరు నగరంలోని బృందావన్ గార్డెన్స్ లో వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం నందు శ్రీ భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ చండీ యాగ మహాపూర్ణాహుతి 12వ రోజు కార్యక్రమంకు ముఖ్యఅతిథిగా మాజీమంత్రి,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి తదనంతరం చండీ యాగంలో ప్రత్తిపాటి పాల్గొన్నారు. అర్చకులు ఆశీర్వదనం,తీర్థ ప్రసాదాలు ప్రత్తిపాటికి అందించారు.కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఇళ్ల పట్టాల పంపిణీ

- 50 ఏళ్ల సమస్యకు పరిష్కారం చూపిన ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్
- 25 కుటుంబాలకు మరిచిపోలేని సంక్రాంతి కానుక






**పెదకాకాని, జనవరి13. లక్ష్యం న్యూస్:**

పేదవానికి కూడు, గూడు, గుడ్డ అందించాలనే తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు అన్న నందమూరి తారక రామారావు ఆశయాలను కొనసాగించే ప్రక్రియలో భాగంగా పొన్నూరు నియోజకవర్గంలో నిరుపేదలకు శాశ్వత ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శ్రీకారం చుట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ పెదకాకాని మండలం తక్కెళ్లపాడులో 19 ఎస్టీ (ఎరుకల) కుటుంబాలకు, తంగెళ్లమూడి గ్రామంలోని 6 ఎస్సీ (మాల) కుటుంబాలకు మంగళవారం ఇళ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఇళ్ల పట్టాలు పంపిణీ చేస్తామని నూతన సంవత్సర సందర్భంగా చెప్పామని అన్నారు .ఆ మాటను సంక్రాంతి పండుగ నాటికి నిలబెట్టుకుంటూ అందరి ఇళ్లలో వెలుగులు నింపామని చెప్పారు. గ్రామీణ ప్రజలు చాలా సమర్థత ఉన్నవాళ్లని ఏదైనా అనుకుంటే దానిని బ్రహ్మాండంగా ముందుకు తీసుకెళ్తారని అన్నారు. గ్రామంలో ఏ కార్యక్రమం జరిగినా ప్రతి ఒక్కరూ భాగస్వాములై విజయవంతం చేస్తారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ పరంగా మేము ఈ గ్రామానికి ఎంతో రుణపడి ఉన్నామని ఎన్నో సంక్షోభాల్లోనూ గ్రామస్తులు పార్టీకి అండగా ఉన్నారన్నారు. అలాగే ఎన్టీఆర్ విగ్రహం వివాదం నెలకొన్న సమయంలోనూ ఎంతో సంయమనంతో వ్యవహరించిన ఘనత తక్కెళ్లపాడు గ్రామస్తులదేనన్నారు. తెలుగుదేశం పార్టీకి అండగా ఉన్న గ్రామం కావడంతో గత ప్రభుత్వం తక్కెళ్లపాడును నిర్లక్ష్యం చేసిందని ఆ సమయంలో ఎన్ని కష్టాలు ఎదురైనా ఇక్కడి నాయకులు ఆత్మస్థైర్యంతో నిలబడ్డారన్నారు. ఎన్నో పోరాటాలు చేసి మళ్లీ అధికారంలోకి వచ్చి ఈ గ్రామంలో స్థానికులు కోరుకున్న విధంగా సీసీ రోడ్లు, డ్రెయినేజీలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు. 2019లో తాను ఓడిపోయే సమయంలో గ్రామస్తులు ఇళ్ల పట్టాల సమస్యను తన దృష్టికి తీసకొచ్చారని.. ఆ తర్వాత వైకాపా ప్రభుత్వం పట్టాలివ్వకుండా ఆ అంశాన్ని పక్కనపడేసినట్లు నరేంద్ర కుమార్ గుర్తుచేసుకున్నారు. 2024 ఎన్నికల సందర్భంగా తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను గెలిచిన తర్వాత పరిష్కరించుకుంటూ వెళ్తున్నానని గ్రామస్తుల సహకారంతోనే ఇదంతా సాధ్యమవుతుందన్నారు. అందులో భాగంగానే 19 మంది ఎస్టీ కుటుంబాలకి పట్టాల పంపిణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టామన్నారు. అలాగే తంగెళ్ళమూడి గ్రామంలోనూ గత ప్రభుత్వం ఇళ్ళ పట్టాలు అడిగిన వారిపై దౌర్జన్యం చేసిన ఘటనలు చూశామన్నారు. అందుకే మన ప్రభుత్వం వచ్చిన తర్వాత చేస్తామని చెప్పిన మాటను నిలబెట్టుకుంటూ నేడు మొత్తం 25 కుటుంబాలకు పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే గ్రామంలో ముస్లిం, ఎస్సీ సోదరుల మధ్య దశాబ్దాలుగా నెలకొన్నఈద్గా స్థల సమస్యను గ్రామ పెద్దల సహకారంతో పరిష్కరించగలిగామన్నారు. అలాగే స్థానికులు కూడా గ్రామాభివృద్ధిలో భాగస్వాములైతే మరింత ముందుకెళ్లే ఆస్కారం ఉంటుందన్నారు. అందరి సహకారంతోనే నియోజకవర్గంలో మొట్టమొదటిసారి పేదలకి పట్టాల పంపిణీలో వేసిన తొలి అడుగు ఎన్నో అభివృద్ధి పనులకు నాంది కావాలని ఆకాంక్షిస్తున్నట్లు నరేంద్ర కుమార్ తెలిపారు. భవిష్యత్తులో వందల కుటుంబాలకి వెలుగునిచ్చే విధంగా అందరం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వలివేటి మురళీకృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి తాళ్ల శ్రీనివాసరావు, తక్కెలపాడు గ్రామ అధ్యక్షులు ఆలపాటి సంజీవ్, తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో మసు లా బే కమిటీ ఏర్పాటు

**మచిలీపట్నం, జనవరి 13: లక్ష్యం న్యూస్**

కృష్ణాజిల్లా మచిలీపట్నం బీచ్ పర్యాటకంగా రూపుదిద్దుకునే దిశగా పెద్ద అడుగు పడింది. బీచ్ అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని 'మసులా బే పార్క్ కమిటీ' ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ తొలి సమావేశం మంగళవారం మచిలీపట్నంలోని డాక్టర్ భోగరాజు పట్టాభి సీతారామయ్య భవనంలో ఘనంగా జరిగింది. కమిటీకి అధ్యక్షుడిగా నియమితులైన గొర్రెపాటి శ్రీనివాస్ చందు అధ్యక్షతన సమావేశం జరగగా, కమిటీ కొత్త సభ్యులను అధికారికంగా పరిచయం చేశారు. చందు మాట్లాడుతూ మచిలీపట్నం బీచ్‌తోపాటు పట్టణం మొత్తం సర్వతోముఖంగా అభివృద్ధి చెందడమే కమిటీ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. చందు మాట్లాడుతూ బీచ్ అభివృద్ధి ప్రణాళికల్లో శుభ్రత, లైటింగ్, పార్కులు, ఆహార కేంద్రాలు, సాంస్కృతిక వేదికలు వంటి అంశాలను అమలు చేస్తామని చెప్పారు. మచిలీపట్నం పర్యాటక కేంద్రంగా గుర్తింపు పొందేలా సమగ్ర ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని తెలిపారు. వివిధ రంగాల్లో నిపుణులైన 11 మందిని కమిటీలో సభ్యులుగా ఎంపిక చేసినట్లు తెలిపారు. కమిటీలో వైస్ ప్రెసిడెంట్‌గా యార్లగడ్డ శివరామ ప్రసాద్, జనరల్ సెక్రటరీగా నడుకుదిటి నిఖిత, ట్రెజరర్‌గా గోల్డ్ ప్రిన్స్ అధినేత చలమలశెట్టి నరసింహారావు బాధ్యతలు స్వీకరించారు. మిగతా సభ్యులు వీసీ మెంబర్లుగా కొనసాగుతారని తెలిపారు. ఇప్పటికే మచిలీపట్నం బీచ్ అభివృద్ధి అవకాశాలపై సమగ్ర అవగాహన కలిగి ఉన్నామని, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి చర్యలు చేపట్టనున్నామని చందు తెలిపారు. స్థానిక వ్యాపారులు, యువత, సేవా సంస్థల సహకారంతో మచిలీపట్నం ఒక మోడల్ టూరిస్టు సెంటర్‌గా ఎదగడం తమ లక్ష్యమని పేర్కొన్నారు.తొలి సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు "మా అందరి లక్ష్యం మచిలీపట్నం అభివృద్ధే.. బీచ్ పర్యాటకంగా వెలుగొందాలి" అని ఏకమత్యంతో ప్రకటించారు.

# నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి



**పాతపట్నం: జనవరి 13 (లక్ష్యం న్యూస్)**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ శాసనసభ్యురాలు రెడ్డి శాంతి నియోజకవర్గ ప్రజలకు భోగి, సంక్రాంతి మరియు కనుమ పండుగల సందర్భంగా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగువారి అతిపెద్ద పండుగ సంక్రాంతి మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతిబింబం. ఈ భోగి మంటలు మనలోని అజ్ఞానాన్ని తొలగించి, కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షిస్తున్నాను. పాడిపంటలతో, ఆయురారోగ్యాలతో ప్రతి ఇల్లు కళకళలాడాలని, ఈ సంక్రాంతి అందరి జీవితాల్లో సుఖసంతోషాలను నింపాలని కోరుకుంటున్నానన్నారు.మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబమైన సంక్రాంతి పండుగ ప్రతి ఇంట్లో కొత్త వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. కళకళలాడే ముంగిట రంగవల్లులు, బసవన్నల ఆటపాటలు, హరిదాసుల కీర్తనలు.. మనకే సొంతమైన ఈ గొప్ప ఆచారాలు మీ అందరికీ మధురమైన సంతోషాన్ని పంచాలి. కష్టాలను దహించే భోగి మంటలు, భోగాలను అందించే భోగి పండ్లు, అల్లుళ్లకు స్వాగతం పలికే తోరణాలు, ధాన్యపు రాశులతో నిండిన గదులు, ముంగిళ్ళలో అందమైన రంగవల్లులు, గోపికలను సూచించే గొబ్బెమ్మలు మరియు గుమగుమలాడే పిండి వంటలతో ఈ పండుగ వాతావరణం ప్రతి ఇంటా వెల్లివిరియాలి అని కోరారు.ఈ పండుగ పర్వదినం ప్రజలందరి జీవితాల్లో సుఖశాంతులు, సిరిసంపదలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ, మీకు మరియు మీ కుటుంబ సభ్యులకు భోగి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. రైతు సంక్షేమమే ధ్యేయంగా సాగే ఈ పండుగను ప్రజలందరూ ఆనందోత్సాహాల మధ్య, సోదరభావంతో జరుపుకోవాలని కోరారు.

# ప్రభుత్వ లాంఛనాలతో మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు





**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు అధికారిక లాంఛనాలు**

**- హాజరైన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు .**

**శ్రీకాకుళం, అరసవల్లి: జనవరి 13 (లక్ష్యం న్యూస్)** మాజీ మంత్రివర్యులు, టీడీపీ సీనియర్ నాయకులు గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలకు మంత్రి అచ్చెన్నాయుడు హాజరయ్యారు. అరసవల్లి స్మశాన వాటికలో ఈ అంతిమ ఘట్టం నిర్వహించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు అధికారిక లాంఛనాలతో ఆయనకు అంతిమ వీడ్కోలు పలికారు. ఆయనతో ఉన్న అనుబంధాన్ని మంత్రి అచ్చెన్న గుర్తు చేసుకున్నారు. నిరాడంబర తత్వానికి నిదర్శనంగా జీవించినంత కాలం ఒకే పార్టీతో అనుబంధం సాగించిన గొప్ప మనిషిగా ఆయన్ను కీర్తించారు. తెలుగు దేశం పార్టీ నిబద్ధతకు తార్కాణంగా నిలిచిన గొప్ప నాయకుడ్ని కోల్పోవడం ఎంతో బాధాకరమని అశ్రునివాళులు అర్పించారు. గుండ కుటుంబ సభ్యులను ఆయన ఓదార్చారు. ధైర్యం నింపారు. కార్యక్రమంలో శాసనసభ్యులు కళా వెంకట్రావు, బగ్గు రమణ మూర్తి, కూన రవికుమార్, మామిడి గోవిందరావు, గొండు శంకర్, కోటబొమ్మాళి పీఏసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, అధికారులు పాల్గొన్నారు.

# నియోజకవర్గస్థాయి సూపర్ 8 క్రికెట్ పోటీలు

## -ఆమదాలవలసలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ పోటీలు,





**ఆముదాలవలస, జనవరి13, (లక్ష్యం న్యూస్)** ఆముదాలవలస పట్టణంలో స్థానిక జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో మంగళవారం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గస్థాయి క్రికెట్ పోటీలను హోరాహోరీగా పోటీలు జరుగుతున్నాయి. ఆముదాలవలస నియోజకవర్గస్థాయి సూపర్ 8 క్రికెట్ పోటీలు యువతను క్రీడల వైపు మళ్లించడం ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం కూడా పెరుగుతుందని మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ప్రతినిధి తమ్మినేని గీతావిద్యాసాగర్ అన్నారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లోని యువతకు క్రీడా వేదికలు కల్పించడమే లక్ష్యంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాలేజీ టీం పై తిమ్మాపురం టీం, కృష్ణాపురం టీం పై చీమలవలస టీం, కణుగులవలస టీంపై కింతలి హరి టీం,వంజంగి టీంపై ఐజే నాయుడు టీం విజయం సాదించారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్ పర్సన్ తమ్మినేని గీతా విద్యాసాగర్ ,స్థానిక ప్రజాప్రతినిధులు, టిడిపి నాయకులు ,క్రీడా సంఘాల నిర్వాహకకమిటీ సభ్యులు , క్రీడాకారులు మరియు క్రీడాభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

# గిరిజన జీవన ప్రమాణాలను మెరుగుపరచడంలో శిరీష కృషి హర్షణీయం.

**పలాస: జనవరి 13 (లక్ష్యం న్యూస్)** గిరిజనుల జీవన ప్రమాణాలను మెరుగు పరిచేందుకు పలాస శాసనసభ్యులు గౌతు శిరీష విశేషమైన కృషి చేస్తున్నారని,గిరిజన ప్రాంతాల్లో మౌళిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యమిస్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ భావన దుర్యోధన అన్నారు.

పలాస నియోజకవర్గం మందస మండలంలో ఈ రోజు సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ వారి ద్వారా ప్రత్యేక కేంద్ర సహాయ నిధులు గిరిజన ఉప ప్రణాళిక పథకంలో భాగంగా రెండవ విడత 100 శాతం రాయితీతో కట్లా, మ్రిగాల్,రోహు రకాల ఒక లక్షా ముప్పై వేల చేప పిల్లల పంపిణీ కార్యక్రమం బుడార్శింగి,బోగాపురం,సిరిపురం మరియు సాభకోట తదితర గ్రామపంచాయతీలో పంపిణీ చేసి ఆయా గ్రామాల్లో ఉన్న చెరువుల్లో చేప పిల్లలను విడిచి పెట్టడం జరిగింది.ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన చేతుల మీదుగా కళింగదల్ ప్రాజెక్ట్ లో చేప పిల్లలను విడిచిపెట్టడం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్యశాఖ ఎఫ్డిఓ ధర్మరాజు,అసిస్టెంట్లు జ్యోత్స్న,రవికుమార్,టిడిపిమండల



వర్కింగ్ ప్రెసిడెంట్ రట్టి లింగరాజు, రాష్ట్ర బిసి సెల్ కార్యదర్శి బమ్మిడి కర్రయ్య,తెలుగు యువత అధ్యక్షుడు ఎమ్.నవీన్ కుమార్,యూనిట్ కన్వీనర్ దేబాసిస్ పండా, కళింగదల్ ప్రాజెక్ట్ కుడి, ఎడమ చైర్మన్లు బేసి భీమారావు,హడియా కృష్ణచంద్ర,సంతోష్ కుమార్ గౌడ, నీలాంచల్ సాహు, రామ్మో, బౌరిగౌడ,సుమన్ పండా,ఢిల్లీశ్వర దొలై, మజ్జి గాంధారి, అగ్గున్న శ్రీరాములు, సిస్టు సుమంత్, బొడ్డు సందీశ్,సవర జగన్, సవర పాపారావు, సవర నాగేంద్ర, సవర నీలకంఠం,తదితరులు పాల్గొన్నారు.

# పేకాట,కోడి పందాలు, డొక్కు ఆట వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

## జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్

**శ్రీకాకుళం: జనవరి 13: జనవరి 13(లక్ష్యం న్యూస్)** రానున్న సంక్రాంతి పండుగను శాంతియుతంగా, ఆనందంగా జరుపుకోవాలని, అయితే పండుగను ఆసరాగా చేసుకుని పేకాట, కోడి పందాలు, డొక్కు ఆట, జూదం, బెట్టింగ్ వంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఎవరైనా పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీ కె.వి. మహేశ్వర రెడ్డి, ఐపీఎస్ హెచ్చరించారు. ఈ మేరకు మంగళవారం ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు.సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావ్యాప్తంగా పేకాట, కోడి పందాలు వంటి అక్రమ కార్యకలాపాలను పూర్తిగా నియంత్రించేందుకు పోలీసు శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఇటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొన్న వారిపై మాత్రమే కాకుండా, వాటిని నిర్వహించిన నిర్వాహకులు, సహకరించిన వ్యక్తులపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.జూదం, కోడి పందాలు, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలపై ఇప్పటికే ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే కోడి కత్తుల తయారీ, విక్రయాలు, రవాణా చేసిన వారిపై కూడా కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. కోడి పందాలు నిర్వహించిన వారిపై, అందులో పాల్గొన్న వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఇటువంటి అక్రమ కార్యకలాపాల గురించి సమాచారం ఉన్నట్లయితే, ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్ఐలకు లేదా జిల్లా ఎస్పీ (శ్రీకాకుళం) : 6309990800, స్పెషల్ బ్రాంచ్ సీఐ : 6309990886, పోలీసు కంట్రోల్ రూమ్ : డయల్ 112,పోలీసు వాట్సాప్ నెంబర్ : 6309990933 కు తెలియజేయాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని జిల్లా ఎస్పీ హామీ ఇచ్చారు.

# భోగి మంటలు..వెచ్చదనం కోసమా? విషం కోసమా?

**-సంప్రదాయం పేరుతో ప్రాణాల్ని మంటల్లో వేయొద్దు!**

**-భద్రత ఆరోగ్యం మన చేతుల్లోనే!**

**కోటబొమ్మాళి, జనవరి 13 (లక్ష్యం న్యూస్)** సంక్రాంతి పండుగ ఉత్సాహంలో భాగంగా వేస్తున్న భోగి మంటలుడ జాగ్రత్త లేకపోతే పండుగకే ప్రమాదంగా మారుతున్నా యని రాష్ట్ర కాలుష్య నియం త్రణ మండలి ఛైర్మన్ కృష్ణయ్య గట్టి హెచ్చరికలు జారీ చేశారు. సంప్రదాయం పేరుతో రబ్బర్ టైర్లు, ప్లాస్టిక్ వస్తువులు, ఫ్లెక్సీలు, రంగులేసిన ఫర్నీచర్, పనికిరాని ఎలక్ట్రానిక్ వ్యర్థాలను భోగి మంటల్లో వేయడం ప్రజల ఆరోగ్యంతో చెలగాట మాడడమేనని ఆయన స్పష్టం చేశారు.ఈ రకాల వ్యర్థాలను కాల్చినప్పుడు కార్బన్ మోనా క్సైడ్, సల్ఫర్ డయాక్సైడ్ వంటి విష వాయువులు వాతావరణంలోకి విడుదలై చిన్నారులు, వృద్ధులు, గర్భి ణీలు, శ్వాసకోశ వ్యాధిగ్రస్తుల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతాయని తెలిపారు. కళ్ల మంటలు, ఊపిరితిత్తుల సమస్యలు, గుండె సంబంధిత ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు.భోగి మంటలు అంటే కేవలం చలి మంటలు కాదని, అది అగ్నిని ఆరాధించే పవిత్ర సంప్రదాయ మని గుర్తు చేశారు. భోగినాడు సూర్యుడు దక్షిణాయనం నుంచి ఉత్తరాయణంలోకి ప్రవేశించే వేళ వాతావరణంలో ఒక్కసారిగా వచ్చే ఉష్ణోగ్రత మార్పును తట్టుకునేందుకు శరీరాన్ని సిద్ధం చేసుకునే ప్రక్రియగా భోగి మంటల వెనుక శాస్త్రీయత కూడా ఉందని వివరించారు.పూర్వకాలంలో చెట్టు బెరడులు, పాత కలప, తాటి ఆకులు, ఎండిన కొమ్మలు,పిడ కలు, ఆవు నెయ్యి వంటి సహజ పదార్థాలతోనే భోగి మంటలు వేయడం వల్ల ఆరోగ్యానికి మేలు చేకూరేదని చెప్పారు. కానీ నేటి కాలంలో పెట్రోలు, కిరసనాయిల్ పోసి ప్లాస్టిక్, రబ్బర్ వ్యర్థాలను కాల్చడం వల్ల వెచ్చదనం కాదుడ విషవాయువులే లభిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పండుగ ఆనందం కోసం వేసే భోగి మంటలు ఆసుపత్రుల పాలయ్యే పరిస్థితిని తీసుకు రాకూడదని, చెక్క, వ్యవ సాయ వ్యర్థాలు వంటి సహజ పదార్థాలతో మాత్రమే సంప్ర దాయబద్ధంగా భోగి మంటలు నిర్వహించాలని సూచించారు. ప్రజల



బాధ్యతాయుతమైన ప్రవర్తనతోనే సంక్రాంతి పండుగ ఆరోగ్యంగా, ఆనందంగా మారుతుందని తెలిపారు.వెచ్చదనం పంచే భోగి మంటలే కావాలాడనాలుగుకాలాల పాటు చేటు చేసే విష మంటలా? నిర్ణయం మన చేతుల్లోనే ఉందని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

# రాజకీయ గురువును కోల్పోయా..

## మాజీ మంత్రికి ఎమ్మెల్యే గొండు శంకర్ నివాళి



**శ్రీకాకుళం: అరసవల్లి. జనవరి 13 ((లక్ష్యం న్యూస్)** విలువలతో కూడిన రాజకీయాన్ని నేర్పిన తన రాజకీయ గురువు గుండ అప్పల సూర్యనారాయణను కోల్పోవడం తీరని లోటని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం అరసవల్లిలోని నివాసంలో సూర్యనారాయణ పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. జిల్లా రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన సూర్యనారాయణ, ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించేవారని, ఆయన మరణం వ్యక్తిగతంగా తనకు, జిల్లాకు పెద్ద నష్టమని పేర్కొన్నారు. అనంతరం శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను, లక్ష్మీదేవిని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ రంగాల ప్రముఖులు, అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# అశ్రునయనాల మధ్య 'గుండ' అంతిమయాత్ర.

- అరసవిల్లిలో అధికార లాంఛనాలతో అంత్యక్రియలు.
- గాలిలోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించిన పోలీసులు.
- తరలివచ్చిన మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు.




**శ్రీకాకుళం: జనవరి 13 (లక్ష్యం న్యూస్)** రాజకీయ దిగ్గజం, మాజీ మంత్రి గుండ అప్పల సూర్యనారాయణ అంత్యక్రియలు మంగళవారం అరసవిల్లి శ్మశాన వాటికలో ప్రభుత్వ అధికార లాంఛనాలతో అత్యంత వైభవంగా జరిగాయి. ఆయన భౌతికకాయం వద్ద వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా అంజలి ఘటించారు. అనంతరం పోలీస్ దళాలు, బ్యాండ్ పార్టీల మధ్య గాలిలోకి మూడు రౌండ్లు కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులు శాస్త్రోక్తంగా చితికి నిప్పంటించారు.ఈ అంతిమ సంస్కారాల కార్యక్రమంలో వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పాల్గొని నివాళులర్పించారు. పాలనా యంత్రాంగం తరపున జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జాయింట్ కలెక్టర్ అహ్మద్ ఖాన్, జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ మహేశ్వర్ రెడ్డి, శ్రీకాకుళం, టెక్కలి ఆర్డీవోలు కృష్ణమూర్తి, సాయి ప్రత్యూష హాజరై అప్పల సూర్యనారాయణ సేవలను స్మరించుకున్నారు.

**రాజకీయాలకు అతీతంగా నివాళి:**

అప్పల సూర్యనారాయణకు తుది వీడ్కోలు పలికేందుకు పలువురు శాసనసభ్యులు తరలివచ్చారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గ రమణమూర్తి, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్, పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి, ఎచ్చెర్ల ఎమ్మెల్యే నడుకుదుటి ఈశ్వరరావు అప్పల సూర్యనారాయణ భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ సభాపతి తమ్మినేని సీతారాం, మాజీ మంత్రులు ధర్మాన కృష్ణ ప్రసాద రావు, ధర్మాన కృష్ణ దాస్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు, వేలాదిగా తరలివచ్చిన కార్యకర్తల అశ్రునయనాల మధ్య అంతిమయాత్ర ముగిసింది.

# టైపిస్టు ఎన్. మోహన్రావు మృతి,




**ఆముదాలవలస,జనవరి 13, (లక్ష్యం న్యూస్)** ఆముదాలవలస లో టైపిస్టుగా పనిచేస్తున్న నెల్లూరు మోహన్ రావు గుండెపోటుతో మరణించారు. మంగళవారం ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న లక్ష్మీ నగర్ నివాసి నెల్లూరు మోహన్రావు(68) గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మృతికి సంతాపం తెలుపుతూ ఆముదాలవలస సర్కిల్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ ,ఎస్సై ఎస్ బాలరాజు, మోహన్ రావు మృతదేహంపై పుష్పగుచ్ఛం తో నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. కర్మకాండలు కార్యక్రమంలో సన్నిహితులు ,బంధువులు, పరిసర ప్రాంతాలకు చెందిన గ్రామస్తులు పాల్గొన్నారు.

Printed,Published and owned by CHALLA MADHUSUDHANA RAO,and Printed at VEERENDRA GRAPHICSD.NO.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001. Guntur Dist, A.P. and Published at D.No.8-25-33, NTR Nagar, 2nd Line, Guntur - 522001, Guntur Dist, A.P. R.N.I. No. APTEL/2013/48712 Editor : CHALLA MADHUSUDHANA RAO